quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 245 | బుధవారం, మే 29 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

### అవినీతి రహిత పాలన

# తట్టుకోలేకపోతున్న విపక్షాలు

### బెంగాల్,జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోడీ





**కోల్‌కతా,మే28(క్విక్ టుడే) :** తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెం గాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనూకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు.పశ్చిమబెంగాల్‌లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టాటస్‌ను కోల్‌కతా హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ఆరోపించారు. 2010 తర్వాత మంజూరు చేసిన ఓబీసీ సర్టిఫికెట్లు చెల్లవంటూ కోల్‌కతా హైకోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని టీఎంసీ ప్రకటించడం తనకు దిగ్భాంరతి కలిగించిందని ఎన్నికల ప్రచార సభలో మోదీ చెప్పారు. తమ మోసాలు, అబద్దాలు బహిర్గతం కావడం టీఎంసీకి ఇష్టం ఉండదని, న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా? అని ప్రశ్నించారు. తమ మోసాలు బయటపెట్టిన న్యాయమూర్తులపై కూడా గూండాలను ఉసిగొల్పుతారా అనేది తాను తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు.

మిగతా 2లో...

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో

# దశాబ్ది ఉత్సవాలు

### - మూడ్రోజుల వేడుకలకు కెసిఆర్ ఆదేశాలు



**హైదరాబాద్,మే28(క్విక్ టుడే) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడు కలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాల తో మూడురోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకో నున్నారు. దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు.

మిగతా 2లో...

### తెలంగాణ అంటేనే

# త్యాగాలు, పోరాటాలు

### - రాష్ట్రగీతం రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి అప్పగింత

### - మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేంవత్ రెడ్డి



**న్యూఢిల్లీ,మే28(క్విక్ టుడే) :** తెలంగాణలో రాచరిక వ్యవస్థకు తావులేదని, తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని, తెలంగాణ పోరాటాలు, చిహ్నాలు, తెలంగాణ తల్లి, గీతం స్ఫురించేలా తెలంగాణ చిహ్నం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతలు కవి అందెశ్రీకి ఇచ్చామని, అందెశ్రీ ఎవరిని ఎంచుకుని గేయ రూపకల్పన చేస్తారనేది ఆయన ఇష్టమన్నారు. ఏ సంగీత దర్శకుడిని పెట్టి గేయ రూపకల్పన చేయాలనేది తనపనికాదన్నారు. రాష్ట్ర గేయ రూపకల్పన బాధ్యత అంతా అందెశ్రీ దేనని, తెలంగాణ చిహ్న రూపకల్పన నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక

మిగతా 2లో...

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆహ్వానం

### - సోనియాతో సీఎం రేవంత్ భేటీ



**న్యూఢిల్లీ,మే28(క్విక్ టుడే) :** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. సోనియాతో సమావేశం ముగిసిన వెంటనే ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రావాల్సిందిగా సోనియా గాంధీని కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన నాయకురాలిగా సోనియా గాంధీని అవతరణ దినోత్సవ వేడుకలకు ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు జూన్ 2న సోనియా విచ్చేస్తారని, ఆమె పర్యటన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తామన్నారు.

మిగతా 2లో...

### ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్

# తీర్పును రిజర్వ్ చేసిన ఢిల్లీ హైకోర్టు



**న్యూఢిల్లీ,మే28(క్విక్ టుడే) :** ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం పాలసీ కేసులో కవిత ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్‌ను కోరారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. కవిత తరఫున న్యాయవాది వాన దలు వినిపిస్తూ.. విచారణ సమయంలో దర్యాప్తు సంస్థలకు ఆమె సహకారం అందిస్తున్నారన్నారు. అయితే, కవితకు బెయిల్ ఇవ్వొద్దని ఈడీ, సీబీఐ వాదనలు వినిపించాయి.

మిగతా 2లో...






### పిచ్చోడి చేతిలో రాయిలా

# రేవంత్ పాలన

### - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,మే28(క్విక్ టుడే) :** తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పిచ్చోడి చేతిలో రాయిలా తయారయ్యిందని, రేవంత్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్ర గేయంలో మార్పులకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్ట గా, తాజాగా రాష్ట్ర రాజముద్రపై సైతం మార్పులు చేపడుతుండటంతో మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఉందంటూ కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ రూపొం దించిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా– జమునా తహజీబుకి ప్రతీకలుగా కాకతీయ తోరణం, చార్మినార్ ఉండటం.. రాచరిక పోకడనట అంటూ అసహనం వ్యక్తం చేశారు.


మిగతా 2లో...



### ఘనంగా ఎన్టీఆర్

# జయంతి వేడుకలు

### ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు



**హైదరాబాద్,మే 28(క్విక్ టుడే) :** దివంగత నటుడు, మాజీ ముఖ్యమ ంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సం దర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## పిచ్చోడి చేతిలో రాయిలా

రాష్ట్ర గీతంలో మాత్రం రాజముద్రలో ఉన్న చార్మినార్ గురించి 'గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్' అని పాడుకోవాలి అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. 'కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప' అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి ! అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గాని, ఆయన మంత్రి వర్గంలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా ? అని సోషల్ మీడియా వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.

## ఘనంగా ఎన్టీఆర్



ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొని యాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళురల్పి ంచారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొ న్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు.

## తెలంగాణ అంటేనే

ఇరిగిందని తాను ముందే చెప్పానని, గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచిందని, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టమని చెప్పారు. ఎన్నికల కోడ్ రాష్ట్రంలో ఉన్నందున ఫోన్ టాపింగ్‌పై సమీక్ష జరపలేద న్నారు. ఫోన్ టాపింగ్ అంశం అధి కారులు చూసుకుంటు న్నారని, దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమ ంత్రి స్పష్టం చేశారు. హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారని, అన్నింటిపై సీబీఐ విచారణ అడిగే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఫోన్ టాపింగ్‌పై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడం లేదని, అలాంటి పనులు చేయనని స్పష్టం చేశారు. బ్యాకప్ డేటాకు సంబంధించిన హార్డ్ డిస్కులు ఫామ్ హౌస్‌లో ఉన్నాయో.. ఇంకా ఎక్కడ ఉన్నాయో విచారణ అధికారులు తేల్చాలని ముఖ్యమంత్రి అన్నారు.విద్యుత్ సమస్య, కోతలు లేవని, కొన్ని చోట్ల వర్షాల కారణంగా సదుపాయాలలో అవంతరాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పక్క రాష్ట్రంలో పోలీసు అధికారులందరినీ కూడా ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫర్ చేశారని, తెలంగాణలో ఎలాంటి ట్రాన్స్‌ఫర్‌లు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ

తమ ఆహ్వానాన్ని మన్నించి రాష్ట్రానికి వచ్చేందుకు ఒప్పుకున్న సోనియాగాంధీకి కాంగ్రెస్ నేతలు, తెలంగాణ ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లోనే సోనియాగాంధీ చేతుల మీదుగా రాష్ట్ర గీతం జయ జయహే ను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు.

## అవినీతి రహిత పాలన

కేవలం తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకే రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సాధువులకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇటీవల కామెంట్లు చేశారని మోదీ తప్పుపట్టారు. పశ్చిమ బెం గాల్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేది లేదని మమత చెబుతున్నారని, అయితే సీఏఏ అమలును ఎవరూ ఆపలేరని, చట్టానికి ప్రజల నుంచి అసాధారణమైన మద్దతు ఉందని చెప్పారు. సీఏఏ అనేది ప్రజలకు పౌరసత్వం ఇచ్చే చట్టమే కానీ, ఊడలాక్కునే చట్టం కాదన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం సీఏఏపై టీఎంసీ తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ ప్రజలను భయపెడుతోందని వివరించారు.ఇకపోతే అవినీతిరహిత పాలన అందిస్తున్నందుకు ప్రతిపక్ష నేతలు తనపై కోపం పెంచుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దేశంలో మళ్లీ అవినీతి రాజ్యం తెచ్చేందుకు తనను ప్రధాని పదవి నుంచి దింపేయాలని కుట్రలు పన్నుతున్నట్లు మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం జార్ఖండ్‌లోని దుమ్కాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. 'జార్ఖండ్ లోని జేఏఎం ప్రభుత్వం అనేక కుంభకోణాలు చేసి డబ్బు సమకూర్చుకుంటోంది. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీబహిరంగంగా నన్ను బెదిరిస్తున్నాయి. మోదీని తొలగించి మళ్లీ స్కాంలు చేయాలనుకుంటున్నారు. జేఎంఎం, కాంగ్రెస్‌లు జార్ఖండ్‌ను అన్ని విధాలుగా లూటీ చేస్తున్నాయి. ఇక్కడ చాలా అందమైన పర్వతాలు ఉన్నాయి. కానీ జార్ఖండ్‌లో బయటపడుతున్న నోట్ల పర్వతాల గురించే దేశం మాట్లాడుతోంది. జేఎంఎం, కాంగ్రెస్ వ్యక్తుల ఇళ్లల్లో నోట్లకట్టలు పట్టుబడుతున్నాయి. ఇంత డబ్బు మద్యం కుంభకోణం నుంచి, టెండర్ స్కాం నుంచి, మైనింగ్ స్కాం నుంచివస్తోంది.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూన్ 1న వనివారం గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పిస్తారు. జూన్ 2 ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకల సభను పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు.

## ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్



బెయిల్ ఇస్తే సాక్ష్యాలను ధ్వంసం చేసే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అక్రమ సొమ్ము నేరుగా కవితకు చేరిందని ఈడీ వాదించింది. కేసులో కవిత కీలక పాత్రధారి అని.. ఇందుకు వాట్సాప్ చాట్, ఇతర ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. కవిత తరఫున న్యాయవాది నితీష్ రాణా కౌంటర్ వాదనలు వినిపించారు. కేసులో బుచ్చిబాబును నిందితుడిగా చేర్చకపోవడం.. అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బుచ్చిబాబు స్టేట్‌మెంట్లు కోర్టు పట్టించుకోవద్దని.. ఆగస్టు 2023 తర్వాత ఎలాంటి కొత్త సాక్ష్యాలు ఈడీ చూపించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.




















# కార్పొరేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

**చెన్నూర్, మే 28. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో మరియు జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నటువంటి ప్రైవేట్ మరియు



కార్పొరేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిమిడి గోపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా తోకల పేరుతో ఇష్టం వచ్చినట్లుగా ఒలంపాడ్,ఐఐటి,డీజీ, టాలెంట్, మోడల్,ప్రైమ్,ఇంటర్నేషనల్,పలు రకాల పేర్లతో విద్యార్థులను విద్యాతో తల్లిదండ్రులను మాయమాటలతో మోసం చేస్తూ అడ్మిషన్లు చేయించుకుంటున్నటువంటి ప్రైవేట్ పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.అదేవిధంగా కనీస సౌకర్యాలు లేకుండ పుట్టగొడుగుల్లా పాఠశాలను ఏర్పాటు చేస్తూ,అక్రమంగా అడ్మిషన్లు చేసయించుకుంటు,విద్యార్థుల ను వారి తల్లిదండ్రులను మోసంచేస్తున్నారు.ఇలాంటి పాఠశాలల పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తునం.లేనియెడల అన్ని విద్యాసంఘాలు కలుపుకొని మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతమని,హెచ్చరిస్తునాంని గోపాల్ తెలిపారు.

# నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**- ఇద్దరు నిందితుల అరెస్ట్ - 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాదీనం**







**చెన్నూర్, మే 28. క్విక్ టుడే న్యూస్:** కల్తి,నకిలీ విత్తనాల రూపుమాపి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలకు, ఆదేశాలకు అనుగుణంగా రైతులను నట్టేట ముంచుతున్న నకీల విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకరావడం, సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి టాస్క్ ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయడం జరుగుతుందని దానిలో బాగంగా కర్ణాటక నుండి విత్తనాలు కొనుగోలు చేసి మహారాష్ట్ర నుండి, రామగుండం పోలీస్ కమీషనరెట్ మీదుగా కొంతమంది నిషేధిత (బిటి–3) నకిలీ పత్తి విత్తనాలు అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్,ఎస్సై లచ్చన్న, సిబ్బంది లతో కలిసి మంచిర్యాల జోన్ లోని చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బతుకమ్మ వాగు వద్ద ఐచర్ వ్యాన్ ను ఆపి వారిని తనిఖీ చేయగా వ్యాన్ వాహనం లో పైన ఉల్లిగడ్డ బస్తాలు వేసుకొని వాటి క్రింద సుమారు 16,50,000/– విలువైన 5.5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత (బిటి–3) నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగింది. అనంతరం వారిని విచారించగ వారి పేర్లు సొల్లు పెద్దయ్య, సొల్లు హరి కుమార్ అని అట్టి పత్తి విత్తనాలు సుబ్బారావు, గుంటూరు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై తీసుకువెళ్తున్నానని తెలిపారు.ఇట్టి వ్యక్తులపై U/Sec 420 r/w 34 IPC, Sec.19 of seeds Act. Sec 15(1) Environment Protection Act% ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.అని రామగుండం సీపీ శ్రీనివాస్ తెలియజేసారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, చిన్ను అగ్రికల్చర్ ఏవో గ్లాడ్సన్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**చెన్నూర్, మే 27. క్విక్ టుడే న్యూస్:** చెన్నూర్ ప్రెస్ క్లబ్ లో నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం,బిజెపి ఎస్సీ మోర్చా,ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏసుకురి రాజమల్లు మాట్లాడుతూ.నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షులు,ఆల్ ఇండియా



ఎస్సీ,ఎస్టీ,బీసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారిపై మూల రాజిరెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.మా నాయకుడు గోమస శ్రీనివాస్ బొగ్గు అమ్ముకున్నారని,భూములు కబ్జా చేశారని అసత్య ఆరోపణలు,అర్థరహి తమైన,నిరాదరమైన వ్యాఖ్యలను వెంటనే మీర ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.ఈరోజు పెద్దపల్లి ఎంపీగా మా నాయకుడు గోమాస శ్రీనివాస్ భారీ మెజార్టీతోని గెలవబోతున్నారనే అక్కసు తోటి తట్టుకోలేక ఏదో ఒక ఆరోపణ చేయాలని ఉద్దేశంతోనే మాట్లాడుతున్నారు ఇకనుంచి నీ బెదిరింపులకు ఎవరు ఇక్కడ భయపడడు అది గుర్తుపెట్టుకో రాజి రెడ్డి,ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన మీ నాయకుడు రైతుల సమస్యలు పటిచుకోక పోతే మా నాయకుడు శ్రీనివాస్ వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకొని రైతు పండించిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయలని తరుగు పేరుతో కోతలు పెడుతున్నారని,ఏ లాంటి కోతలు లేకుంట,ఎక్కువ సంఖ్యలో లారీ ను పెట్టి త్వరితగతిన కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తప్ప మా నాయకుడి పైన వ్యక్తిగత ఆరోపణలు చేయడం అనేది నీ అవివేకానికి నిదర్శనం చెన్నూరు ప్రాంతంలో నీ చరిత్ర అందరికి తెలుసు.గతంలోఆకుల గోదాములు కాలపెట్టినటువంటి చరిత్ర నీది,మహిళ ఉద్యోగులను కించ పరుస్తూ,వేదిపులకు గురి చేసిన చరిత్ర నీది,చెన్నూరు నియోజకవర్గంలో ఏ పని చేయాలన్నా నీకు టాక్స్ పర్సంటేజీ ఇవ్వంది ఏపని ముందుకు సాగని పరిస్థితి అట్లాంటి అవినీతిపరునివి నువ్వు మా నాయకుని పైన అసత్య ఆరోపణలు చేస్తే రాజిరెడ్డి ఖబర్దార్ నీకు తగిన గుణపాఠం చెపుతాం. ఖబర్దార్ ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ,ఎమ్మార్పీఎస్ నాయకులు కలువల శరత్,భీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు జవ్వాజి తిరుపతి,జిల్లా అధ్యక్షులు అంతర్గాం రాజమౌళి,కోటపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య,జైపూర్ బీజేపీ మండల అధ్యక్షుడు దుట రాజ కుమార్ నేతకానిసంఘము రాష్ట్ర యువ నాయకులు దుర్గం సంతోష్,నేతకాని సంఘం చెన్నూరు మండల అధ్యక్షులు కొరారి వెంకటేష్,దుర్గం నర్సిం ములు,గొమాస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా మన ఊరు మనబడి పనులను పూర్తి చేయాలి



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో మన ఊరు మనబడి పనులను త్వరగా పూర్తి చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాలను మంగళవారం నీడ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ మొదటి వారంలోపు పనులన్నీ పూర్తి కావాలని ముఖ్యంగా మరుగుదొడ్లు త్రాగునీరు విద్యుత్ వసతుల కు ప్రాధాన్యం ఇవ్వాలని గేటు పాఠశాల గ్రౌండ్ శుభ్రం చేసి విద్యార్థులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గవ్వల మల్లేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గవ్వల అమరేందర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి ఎంపీటీసీ తుళ్లూరి గంగాభవాని**



**పినపాక మే 28, క్విక్ టు డే న్యూస్ :** అశ్వాపురం మండల హెడ్ క్వార్టర్ లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తుళ్లూరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఇవాళ నేర్పించారు. ఈ సందర్భంగా అశ్వాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుళ్లూరి ప్రకాష్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేదల పక్షపాతి వారు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ఎంతమంది ముఖ్యమంత్రులు మారిన ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే కొనసాగుతున్నాయని తెలిపారు. తాలూకాలను రద్దుచేసి ప్రజలకు అందుబాటులో పాలన ఉండాలనే ఉద్దేశంతో మండల వ్యవస్థను ప్రవేశపెట్టారని తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కేకును కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు సదర్ లాల్,రాయల భాస్కర రావు, ముప్పారపు భాస్కర్, తుళ్లూరి వీరయ్య,సుబ్బారావు, టిడిపి వాసు,హెూం నీడ్స్ నారాయణ,నర్రా సంపత్, డాక్టర్ సాయి నాథ్, చెరుకూరి నాగేష్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు దొంగల అరెస్ట్
## ఆరు లక్షలు విలువైన సొత్తు స్వాధీనం



**పినపాక మే 28, క్విక్ టు డే న్యూస్ :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఎస్సై రాజేష్ కుమార్ తన సిబ్బందితో మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పల్సర్ బైక్ పై వ్యక్తి అనుమానాస్పదంగా పంపించడంతో అతన్ని పట్టుకొని విచారించగా దొంగతనాలకు పాల్పడే వ్యక్తిగా విచారణలో వెల్లడైందని సీఐ సతీష్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఆ వ్యక్తిని అతని తోడుగా సహకరిస్తున్న మరో దొంగ ఇద్దరు వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి. వారి వద్ద నుండి ఆరు లక్షలు విలువ చేసే 9 తులాల బంగారం, 10 తులాల వెండి, ద్విచక్రవాహనం, ఒక ల్యాప్టాప్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు మణుగూరు సీఐ సతీష్ కుమార్ తెలిపారు. సిఐతో ఎస్సై మేడ ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ 5 నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 28(క్విక్ టుడే) :** జూన్ 5 నాటికి ఏకరూప దుస్తుల తయారీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. మంగళవారం పాల్వంచ బూర్గంపాడు మండలంలో గల కుట్టు కేంద్రాలను అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ నందు ఏకరూప దుస్తుల తయారీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి నిర్దేశించిన ఏకరూప దుస్తులు ఇప్పటివరకు పూర్తి అయిన ఏకరూప దుస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. పాల్వంచ మండలం సీతారాంపురం ఆవాస కేంద్రం నందు ఏర్పాటుచేసి ఏకరూప దుస్తుల కేంద్రంను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఏకరూప దుస్తులు పూర్తి అయినవి ఇంకా ఎన్ని కావలసి ఉన్నవి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 5 నాటికి తయారీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సీతానగరం ప్రజలు తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పాల్వంచ ఏఈ మిషన్ భగీరథ సమస్య గురించి అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. అనంతరం బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులనుకలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యుత్ తీకరణ పనులు ఎందుకు చేపట్టలేదని అధికారులను అడుగగా తమకు అందిన నివేదిక అందు విద్యుదీకరణ పనులు లేనందున చేపట్టలేదని అధికారులు తెలిపారు. అనేకమార్లు టెలికాన్ఫరెన్స్ లు, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యుదీకరణ పనులు నివేదిక నందు చేర్చకపోవడం పట్ల ఎంపీడీవో, ఎంఈఓ మండల అసిస్టెంట్ ఇంజనీర్ దీనికి సంబంధించి వివరణ రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కుట్టు కేంద్రం తనిఖీ చేశారు. కేవలం 15 శాతం మాత్రమే కుట్టు పని పూర్తి అయిందని అసహనం వ్యక్తం చేశారు. దుస్తుల తయారీ వేగవంతం చేయాలని దానికి అనుగుణంగా టైలర్ లను పెంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి తాసిల్దారు వివేక్ ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యూయేషన్ తప్పులపై విచారణ జరిపించాలి

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే.ఫహీమ్ దాదా**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 28(క్విక్ టుడే) :** ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యం ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే.ఫహీమ్ దాదా మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే చాలా విచిత్రంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు ఏ సబ్జెక్ట్ లో ఎన్ని మార్కులు వస్తాయో ముందే పరీక్ష రాశాక ఊహించుకుంటారని ఫలితాలు అనంతరం మార్కులు చూసి షాక్ కి గురయ్యారని తెలిపారు. రివాల్యుయేషన్, రీకౌంటింగ్ తో పేపర్లు తెప్పించుకుని చూస్తే పేపర్ వాల్యువేషన్ చేసిన వారి తప్పులు బయటపడ్డాయని పేపర్ వాల్యుయేషన్ లో ఇష్టానుసారంగా పేపర్లు దిద్దారని వచ్చిన మార్కులు ఒకటైతే ఆన్లైన్లో ఇంకో రకంగా మార్కులు వేశారని వివరించారు. ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యువేశన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని పేపర్ వాల్యుయేషన్ ను ప్రైవేట్ కళాశాల ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు చేస్తారని ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్హత లేని వారు పనిచేయడం వారిని వాల్యుయేషన్ కి కళాశాల యాజమాన్యాలు పంపడం దీనితో వారు ఇష్టానుసారంగా వాల్యువేషన్ చేసి మార్కులు వేశారని ఇంటర్మీడియట్ విద్య విద్యార్థులకు ఇంటర్మీడియట్ మార్కుల శాతం ఉన్నత చదువులో చాలా కీలకం అని అలాంటి ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ లో తప్పులు దొరలడం దారుణమన్నారు.

# కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభించాలి**

**- ప్రతి రౌండ్ కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి**

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**- పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 28(క్విక్ టుడే):** జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐ డి ఓ సి సమావేశ మందిరం నుంచి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కు సకల ఏర్పాట్లు పూర్తిచేయాలని కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ కట్టు దిట్టంగా పూర్తి చేయాలని ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని అనంతరం ఈవిఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపు ప్రారంభించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా కౌంటింగ్ నిర్వహించే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని కౌంటింగ్ సిబ్బంది కౌంటింగ్ ఏజెంట్లకు సరిపడ త్రాగునీరు భోజనం వసతి కల్పించాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అదేవిధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద స్పీడ్ తో కూడీన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కౌంటింగ్ సిబ్బంది కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొని వెళ్లడానికి వీలులేదని అన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్ లో ఇంచార్జి గా నియమించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలించి కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కౌంటింగ్ సక్రమంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన పోలైన ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు పటిష్ట భద్రత మధ్య తరలించాలని అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియను సంస్కరించాల్సిందే !

సుదీర్ఘంగా సాగుతున్న ఎన్నికల ప్రక్రియ..అదేపనిగా పలురకాల ఎన్నికలు..వేలాదికోట్ల రూపాయాల దుర్వినియోగం ప్రస్తుతం చూస్తున్నాం. ఇంతగా దేశమంతా ఎన్నికల కోసమే కసరత్తు జరిగితే అభివృద్ధి ఎలా జరుగుతుంది. ఇలా చూస్తూపోతే..ఎన్నికలు జరుపుకుంటూ పోతే ఇంకేన్నళ్లయినా నవభారతం ఎక్కడ సాధ్యం అవుతుంది. ఎక్కడ నిరుద్యోగం పోతుంది. ఎక్కడ ఆకటి చావులు పోతాయి. ఎక్కడ అభివృద్ధి సాగుతుంది. ఇది ప్రజలు ఆలోచించాలి. రాజకీయ నాయకులు వారి అసవరాల కోసం ఎన్నికల జమానాల ను సృష్టిస్తున్నారు. వారి స్వార్థం కోసం వరుస ఎన్నికలు కోరుకుంటున్నారు. ఈ తతంగం ఇక ఆగిపోతే తప్ప దేశానికి మరోమార్గం లేదు. అందుకు జమిలి ఎన్నికల నిర్వహణ తొలి అడుగుగా భావించాలి. ఎందుకంటే అదేపనిగా ఎన్నికలు జరగడం సరికాదు. తెలంగాణనే తీసుకుంటే నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు మేలో అంటే ఆరునెలల వ్యవధిలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. వారం రోజుల వ్యవధిలో ఓ ఎమ్మెల్సీ ఎన్నికకు ఉప ఎన్నిక జరిగింది. అలాగే అంతకుముందే పాలమూరులో మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. అలా కాకుండా ఒకే దఫాలో ఎన్నికలు జరిగితే గందరగోళం ఉండేది కాదు. ప్రభుత్వాలు కూడా తమ పనులను సజావుగా చేసుకునే వీలు కలుగుతుంది. ఎన్నికల కోడ్‌తో కేబినేట్ భేటీ కూడా నిర్వహించుకోలేని దౌర్భాగ్యం చూశాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మార్చి 16న మొదలైంది. ఎన్నికల కమిషన్ 18వ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ 70 రోజుల కిందట ప్రకటించగా శనివారం ఆరో దశ పోలింగ్ ముగిసింది. చివరి ఏడో దశ పోలింగ్ జూన్ 1న ముగిస్తే రెండు రోజుల తర్వాత 4వ తేదీ ఉదయం ఓట్ల లెక్కింపు మొదలై దాదాపు అదే రోజు ఫలితాలన్నీ వెలువడతాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ జూన్ 4 వరకూ కొనసాగుతుంది. అంటే అప్పటి వరకు ప్రభుత్వాలు స్వేచ్ఛగా పనిచేయడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. దేశంలో 142 కోట్లకు పైగా జనాభా ఉంటే, 97 కోట్ల మందికి పైగా ఓటర్లున్నారు. అయితే సాధారణ ఎన్నికల పక్రియ రెండున్నర నెలలకు పైగా సాగడం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గట్టిదని ప్రచారం చేసుకునేందుకు మాత్రమే పనికి వస్తుంది. మండు వేసవిలో జనం ఓట్లు వేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. అలాగే ఇంత సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రక్రియ సాగడం వల్ల కొత్త కార్యక్రమాలు ప్రకటించకుండా, ప్రారంభించకుండా ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేర్కొన్న భారత్‌లో ఇంత సుదీర్ఘ ప్రక్రియ అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎన్నికల బందోబస్తుకు వెళ్లే సాయుధ బలగాల తరలింపు, సిబ్బందిని తరలించడం వంటి పనుల కోసం ఏడు దశలకు పైగా పోలింగ్‌తో ఇంతటి సుదీర్ఘ పక్రియను అమలు చేయక తప్పడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం చెబుతోంది. డిజిటల్ యుగంలో కూడా దాదాపు 80 రోజులకు పైగా సాగే ఈ ఎన్నికలతంతు కారణంగా అనేక సమస్యలు వచ్చి పడుతున్నాయి. ఇంతటితో ఇది ఆగిపోవడం లేదు. మళ్లీ మళ్లీ అనేకానేక ఎన్నికలు వస్తూనే ఉంటాయి. అమెరికా రాజ్యాంగం ప్రకారం ప్రతి లీప్ సంవత్సరం నవంబర్ మాసంలో మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున అక్కడి అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా సజావుగా ఈ ప్రక్రియ పద్దతి ప్రకారం సాగుతోంది. అలాంటి పద్దతినే మనం అవలంబించాలి. వరుసగా ఎన్నికలను నిరోధించి దేశవ్యాప్తం ప్రతి ఐదేళ్లకు ఓ మారు ఎన్నికలు జరిగేలా ఓ రోజును నిర్ణయించాలి. అందుకు లనుగుణంగా చట్టం చేయాలి. దానిని తూచ తప్పకుండా పాటించచేలా విధాన రూపకల్పన జరగాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలోపటిష్టమైన పద్దతికి, కొన్ని విలువలకు ఇవి అద్దం పడుతున్నాయి. ఎన్నికల ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ అయిన ఓట్ల లెక్కింపు పోలింగ్ రోజున ఆ పక్రియ ముగిసిన వెంటనే అమెరికాలో మొదలవుతుంది. అమెరికాలోనే కాదు, అనేక ఐరోపా, ఆసియా దేశాల్లో కూడా ఇదే పద్ధతిని పార్లమెంటు, అధ్యక్ష ఎన్నికల్లో పాటిస్తున్నారు. మనకేమో మొదటి దశ పోలింగ్ ముగిసిన 45 రోజులకు ఫలితాలు వెలువడతాయి. ఇదంతా ఎందుకంటే మనమంతా కేవలం ఎన్నికలకే పరిమితం కారాదని గుర్తించాలి. ఇదంతా కేవలం రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా మార్చుకున్న ప్రక్రియగా గుర్తించాలి. ఇలాంటి ప్రక్రి వల్ల కలుగుతున్న నష్టాలను చర్చించాలి.ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముమ్మందు స్థానిక ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇలా వరుస ఎన్నికలతో ఖజానాపై భారం పడనుంది. ఇదంతా ప్రజలు కట్టిన డబ్బుల నుంచే వసూలు చేస్తారని తెలుసు. అలాగే రెండుచోట్లా పోటీచేయడం..ఓ చోట రాజీనామా చేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ఎమ్మెల్సీగా గెలిచిన వారు ఎమ్మెల్యేకో, ఎంపికో పోటీ చేయడం, ఉన్న పదవికి రాజీనామా చేయడం, అక్కడ మళ్లీ ఎన్నిక నిర్వహించడం, దానికి మళ్లీ డబ్బులు తగలెయ్యడం కూడా అవసరమా అన్నది కూడా చర్చించాలి. కెసిఆర్ మరోమారు అధికారం నిలుపుకోవడానికి ఆరు నెలల ముందే అసెంబ్లీని రద్దు చేశారు. దీంతో అసెంబ్లీకి, పార్లమెంట్‌కు వేర్వేరుగా ఎన్నికలు జరపాల్సి వచ్చింది. కేవలం కెసిఆర్ స్వార్థం కోసం తెలంగాణ ప్రజలు రెండుసార్లు ఓటేయాల్సి వచ్చింది. రెండుసార్లు ఖర్చులు భరించాల్సి వచ్చింది. ఇలా చేయాల్సి వచ్చినప్పుడు ఖర్చును ఎవరు భరించాలి అన్నది కూడా చర్చించాలి. జనగామ ఎమ్మెల్యే పదవి కోసం పల్లా రాజేశ్వర రెడ్డి ఎమ్మెల్సీగా రాజీనామా చేశారు. ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఖర్చును ప్రజలు ఎందుకు భరించాలో చర్చించాలి. రెండుచోట్ల పోటీ చేయడం, రాజీనామాలు చేయడం, వంటివన్నీ రాజకీయ నాయకుల ఖాతాలో వేయాలి. వారే ఖర్చులను భరించేలా చట్టం చేయాలి. అప్పుడే ఇలాంటి విపరీత పరిణామాలు సాగవు. రాహుల్ గాంధీ ఇప్పుడు రెండుచోట్లా పోటీ చేస్తున్నారు. అంతకు ముందు మోడీ, కెసిఆర్ కూడా రెండుచోట్లా పోటీ చేశారు. ఇవన్నీ ప్రజలపై భారం మోపేవే. ఇలాంటి దౌర్భాగ్యాలను అరికట్టాలి. ఇవన్నీ చూశాక అయినా జమిలి ఎన్నికలు ఎందుకో ఇప్పుడు చర్చించాలి. ఇలాంటి అనేకానేకంగా వచ్చిన సందర్భాలను చర్చించాలి. అప్పుడే మనకు రాజకీయ నాయకుల స్వార్థం కోసం ఎన్నిమార్లయినా ఎన్నికలకు వెళ్లాలన్న కుట్రలు ఛేదించాలి. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణకు పట్టుబట్టాలి. అప్పుడే మన ఖజానాపై వేలకోట్ల భారం తప్పుతుంది.

# ఎవరికి ఎన్ని సీట్లు..ఎవరు విజేతలు

## - ఏడు దశల పోలింగ్‌తో ఉత్కంఠలో నేతలు - ఎవరికి వారే సొంత విశ్లేషణలు..





**న్యూఢిల్లీ,మే28** బీజేపీకి సొంతంగా మెజారిటీ వస్తుందా? రాదా? అనే ఎడతెగని చర్చ ఇప్పుడు దేశవ్‌ఆయప్తంగా సాగుతోంది. ఇండియా కూటమిదే అధికారం అని ఆ కూటమి అనుకూల ప్రజలు, నాయకుల, మీడియా ఘోషిస్తోంది. మరోదశ జూన్ 1న ఎన్నిక పూర్తయితే 4న కౌంటింగ్‌తో విజేతలు ఎవరు, పరాజితులు ఎవరన్నది తేలనుంది. ఈ క్రమంలో జాతీయ ప్రధాన స్రవంతి న్యూస్ టెలివిజన్ చానళ్ల నుంచి ప్రాంతీయ వార్తా చానళ్ల వరకూ, ఇంకా వందలాది యూట్యూబ్ చానళ్ల వరకూ అన్నదశల పోలింగ్ పూర్తికాక ముందునుంచే పార్లమెంటు ఎన్నికల ఫలితాలపై చర్చోపచర్చలు, అంచనాలు, విశ్లేషణలు చేస్తున్నాయి. ఇప్పుడు కేంద్రంలో సొంత మెజారిటీతో ఎన్డీయేకు నాయకత్వం వహిస్తున్న బీజేపీ వరుసగా మూడోసారి కూడా సాధారణ మెజారిటీకి అవసరమైన 272 స్థానాలు దక్కించుకుంటుందా అన్న చర్చ మరోవైపు సాగుతోంది. సొంత మెజారిటీ రాకుంటే తన కూటమిలో భాగస్వాములైన జేడీయూ, జేడీఎస్, ఎల్జేపీ, ఎన్సీపీ, శివసేన చీలికవర్గాల మద్దతుతో బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేయక తప్పదనే సంకేతాలు ఇస్తున్నారు. మరోవైపు ప్రశాంత్ కిశోర్, యోగేంద్ర యాదవ్ లాంటి అంచనాకర్తలు మోడీకి పూర్తి మెజార్టీ వస్తుందని చెబుతున్నారు. వివిధ టీవీ చానళ్లు చర్చల మీద చర్చలు జరిపిస్తూ ఎన్నికల నిపుణులతో అంచనాలను చెప్పించడం ద్వారా ప్రజల మూడ్ ఇదేనంటే ప్రచారం చేసుకుంటున్నాయి. 2004, 2009 ఎన్నికల్లో వరుసగా మెజారిటీ సీట్లు సాధించిన యూపీఏ పదేండ్లు నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీకి ఆ ఎన్నికల్లో వచ్చినవి వరుసగా 145, 206 లోక్‌సభ సీట్లే. అనూహ్యరీతిలో బీజేపీ 2014, 2019 పార్లమెంటు ఎన్నికల్లో సాధారణ మెజారిటీకి అవసరమైన సీట్ల కంటే కాస్త ఎక్కువే అంటే 282, 303 స్థానాలు సంపాదించడంతో దేశంలో తిరుగులేని ఆధిపత్యానికి తెరతీసింది. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం 1984 డిసెంబర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ 415 సీట్లతో భారీ మెజారిటీ సాధించింది. ఆ తర్వాత వరుసగా 1989, 1991, 1996, 1989, 1999, 2004, 2009 పార్లమెంటు ఎన్నికల్లో ఏ జాతీయ పార్టీకి మ్యాజిక్ ఫిగర్‌గా పరిగణించే 272 స్థానాలు రాలేదు. కిందటి రెండు లోక్‌సభ ఎన్నికల్లో త్రిశంకు లోక్‌సభకు అవకాశం లేకుండా ప్రజలు తీర్పు ఇవ్వడంతో ఈసారి హంగ్ తప్పదన్న చర్చను ఇండియా కూటమి నుంచే ప్రారంభించారు. బీజేపీ చచ్చీచెడీ సింపుల్ మెజారిటీ సాధిస్తుందని కొందరు, 180 సీట్లు దాటవని మరికొందరు చెబుతున్నారు.ఇప్పుడు మీడియాలో, బయటా ఇవి ఆసక్తికర అంశాలుగా మారాయి.

ఎలక్షన్ కన్సల్టింగ్ సంస్థ ఐపాక్ మాజీ అధినేత ప్రశాంత్ కిశోర్ ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 లేదా 370కి మించి సీట్లు రావడం అసాధ్యమంటూనే సాధారణ మెజారిటీ ఈ పార్టీ ఖాయంగా సాధిస్తుందని జోస్యం చెప్తున్నారు.బీజేపీ సాధించే పార్లమెంటు సీట్లపై ఇలా అంచనాలు సాగుతుంటే, ప్రధాన ప్రతిపక్ష హోదా కిందటి రెండు ఎన్నికల్లో దక్కించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ఇండియా కూటమిదే అధికారమని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. బీజేపీకి కిందటి రెండు ఎన్నికల్లో వచ్చిన విధంగా సొంతంగా మెజారిటీ 2024లో రాదని, అయితే తన ఎన్డీయే మిత్రపక్షాలకు వచ్చిన సీట్లతో బీజేపీకి వచ్చిన స్థానాలను కలిపితే సాధారణ మెజారిటీకి అవసరమైన బలం సమకూరుతుందని యోగేంద్ర అంచనా వేశారు. అలాగే, ఎవరూ జోస్యం చెప్పడానికి సాహసం చేయని రీతిలో ఆయన ఈసారి కాంగ్రెస్ పార్టీకి 85 నుంచి వంద సీట్లు వస్తాయని, 'ఇండియా' కూటమి పార్టీలకు వచ్చే సీట్లు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ఏ మాత్రం సరిపోవని కూడా అంచనా వేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా 'సెంచరీ' చేసే అవకాశం లేదని, ఈ పార్టీ అగ్రనేత అసలు లక్ష్యం తన బలం 52ను 70 సీట్లుకు పెంచుకోవడమేనని అనేక మంది రాజకీయ పండితులు సాధికారికంగా చెప్తున్నారు. ఏదేమైనా, దాదాపు రెండున్నర నెలల సుదీర్ఘ జాతీయ ఎన్నికల పక్రియ కారణంగా అనేక మంది ఎన్నికల నిపుణులు, విశ్లేషకులు తగినన్ని సంఖ్యా వివరాల ఆసరా లేకుండానే తమ అంచనాలు ప్రచారంలో పెట్టుకోవడానికి అవకాశం వచ్చింది. ఇకపోతే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పబడే భారత్‌లో ఆ ప్రజాస్వామ్య పక్రియలో అతి కీలకమైన పోలింగ్ సమాచారాన్ని వెల్లడించడంలో ఇసి ఇలా మీనమేషాలు లెక్కించడం దేశ ప్రతిష్టకు కూడా భంగకరం. ఓటింగ్ శాతం వివరాలను వెల్లడించడానికి తొలి దశ పోలింగ్ ముగిశాక 11 రోజులు, రెండో దశ పూర్తయ్యాక నాలుగు రోజులూ పట్టడం విస్తుగొలుపుతోంది. అంతేగాక పోలింగ్ ముగిసిన తరువాత ప్రకటించిన దానికంటె నాలుగైదు శాతం అధికంగా జరిగిందని తుది ఓటింగ్ వివరాలు వెల్లడించడం సందేహాలను మరింత పెంచుతోంది. ఇసి డేటా విశ్వసనీయతపైనే నీలినీడలు ముసురుకుంటున్న పరిస్థితి. గత ఎన్నికలన్నిటా పోలింగ్ ముగిసిన 24 గంటల్లోనే తుది వివరాలు వెల్లడించిన కమిషన్ ఈ ఆధునిక ఇంటర్నెట్ యుగంలో ఇంత ఆలస్యం ఎందుకు చేస్తోందన్నది ఎవరికీ అంతుపట్టడం లేదు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన 48 గంటల్లోగా పోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ వివరాలను ఇసి తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, దీనిపై ఇసికి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్, కామన్ కాజ్ సంస్థలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. మొదటి, రెండవ విడత పోలింగ్ ముగిసిన తర్వాత ఇసి వెల్లడించిన పోలింగ్ శాతం కంటే ఆ తర్వాత విడుదల చేసిన ఓటింగ్ శాతం 5-6శాతం ఎక్కువగా ఉన్నదని వచ్చిన ఆరోపణలను ఇక్కడ ఎలా విశ్లేషించాలన్నదే సమస్య. ఓటింగ్ వివరాల వెల్లడిపై ఇసిని ఆదేశించలేమని సర్వోన్నత న్యాయస్థానం సైతం చేతులెత్తేయడం ప్రజాస్వామిక శక్తులకు తీవ్ర నిరాశ కలిగించింది. ఈ క్రమంలో సుదీర్ఘకాలం పాటు ఎన్నికల కారణంగా ఎవరికి వారు సొంత అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

# ఆర్థిక క్రమశిక్షణ పాటించకుంటే అధోగతే





**అమరావతి,మే28:** ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్రంలో అధికారంలోకి ఎవరొచ్చినా ఆర్థికంగా కష్టకాలం తప్పదన్న అభిప్రాయం అధికారవర్గాల్లో వ్యక్తమవుతోంది. దాదాపు 9 లక్షల కోట్ల వరకు అప్పులు చేసినట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణలో కెసిఆర్‌ను మించి, ఎపిలో జగన్ అప్పులు చేశారు. డబ్బుల పందేరమే అభివృద్దిగా నమ్మబలికారు. కొత్తగా వచ్చే ప్రభుత్వం పాలనను కొనసాగించేం దుకు ఇప్పుడు చేస్తున్న అప్పుల కంటే మరింత ఎక్కువగా చేయాల్సివస్తుందని వారు అంటున్నారు. ప్రస్తుతం ఏటా రూ.80 వేల కోట్ల నుండి రూ.90 వేల కోట్ల వరకు అప్పు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజా ఎన్నికల్లో గెలుపుకోసం పోటీ పడి హామీలు ఇవ్వడంతో ఈ రుణం ఏ మూలకూ చాలని పరిస్థితి నెలకొంది. ఆ హామీలను అమలు చేయాలంటే ఏటా మరో రూ.50 వేలకోట్ల వరకు ఖర్చవుతుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో అదనపు ఆదాయం సమకూరకపోతే ఆ మొత్తాన్ని కూడా రుణాల ద్వారానే సమీకరించుకోవాల్సి ఉంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు ప్రతియేటా 10 నుంచి 15 శాతం వృద్ధితో బ్జడెట్‌ను ప్రతిపాదిస్తున్నారు. 2024-25 బ్జడెట్‌ను కూడా రూ.2.80 లక్షల కోట్లకు దగ్గరగా తీసుకువచ్చారు. రానున్న పరిస్థితుల్లో జూన్. జూలైల్లో ప్రవేశపెట్టనున్న వార్షిక బ్జడెట్ మూడు లక్షల కోట్ల రూపాయలకు కూడా చేరిపోతుందన్న భావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు తమ రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం పోటీ పడటం సాధారణంగా చూస్తాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితి నెలకొంది. ఆత్మగౌరవ నినాదంతో పురుడుపోసుకున్న తెలుగుదేశం పార్టీతో పాటు, అధికార వైసిపి కూడా రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్న తీరు దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఈ రెండు పార్టీలు విడుదల చేసిన మ్యానిఫెస్టోలే దీనికి నిదర్శనం.

ఎన్నికల ప్రచారంలో పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటూ, వ్యక్తిగత దూషణలకు కూడా వెనకాడని ఈ పార్టీలు కేంద్రంతో పోరాడి రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకోవడంలో మాత్రం దొందూ దొందేగా వ్యవహరిస్తున్నాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అట్టహాసంగా విడుదల చేసిన వైసిపి మ్యానిఫెస్టోలో ఏ అంశాలనైతే విస్మరించారో, అవే అంశాలు బిజెపి, టిడిపి, జనసేన కూటమి నాయకులు మంగళవారం విడుదల చేసిన కూటమి మ్యానిఫెస్టోలోనూ కనిపించకపోవడం కేవలం యాదృచ్ఛికం కాదు. ఉద్దేశ్యపూర్వకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే! భావి తరాలకు తీరని అన్యాయం చేయడమే! ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు, పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడం అభివృద్ధికి ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌దే విజయం

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

## బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెల్లడి

**ఖమ్మం,మే28:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గ్రాడ్యుయేట్స్ తిరస్కరించారని వెల్లడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలువబోతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ నాయకులతో కలిసి ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. రాకేశ్ రెడ్డికి మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోసకారి అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ పట్ల బాధ్యత, అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. తెలంగాణ చిహ్నం మారిస్తే ప్రజల బతుకులు మారవని ఆగ్రహం వ్యక్తంచేశారు. గొలుసుకట్టు చెరువులకు రూపకల్పన చేసిందే కాకతీయ రాజులన్నారు. తెలంగాణ అభివృద్ధికి గోల్కొండ నవాబులు చేసిన కృషిని మరువొద్దని సూచించారు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే దమ్ము ఎవరికీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు కేసీఆర్ పేరు నిలిచి ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్టాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందే కేసీఆరేనని చెప్పారు.

# పత్తి విత్తనాల కోసం రైతుల ఆందోళన

## పోలీసుల ఆశ్వర్యంలో పంపిణీ



**ఆదిలాబాద్,మే28:** విత్తనాల కోసం రైతన్నలు అష్టకష్టాలు పడుతున్నారు. ఉదయం నుంచే ఫర్టిలైజర్ షాపుల మందు క్యలైన్లలో వేచిఉంటున్నారు. అయినా విత్తనాలు దొరక్కపోవడంతో ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. డిమాండ్ మేర విత్తనాలు సరఫరా చేయడం లేదని, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు.అదిలాబాద్ జిల్లాలో పత్తి విత్తనాల కొరత రైతులును వేధిస్తుంది. రాశి-2 పత్తి విత్తనాల కోసం రైతులు వారం రోజులుగా పడి గాపులు కాస్తున్నారు. మంగళవారం విత్తనాలు రావడంతో రైతులు విత్తన దుకాణాల వద్ద బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి ఆదిలాబాద్‌లోని దుకాణాల ముందు క్యూ కట్టారు. రైతులు విత్తనాల కోసం అధిక సంఖ్యలో తరలి రావడంతో పోలీసులు పంపిణీ కేంద్రాలకు చేరుకొని విత్తనాల పంపిణీ పరిశీలిస్తున్నారు. పోలీసు బందోబస్తు మధ్య వ్యాపారులు రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే ఇస్తున్నారు. తమకు అవసరమైన విత్తనాలు సరఫరా చేయడం లేదని కేవలం రెండు బ్యాగులు మాత్రమే ఇస్తున్నారు అంట రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావడంతో గందరగోళం ఏర్పడింది. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. అన్నదాతలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. కాగా, జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. మెట్‌పల్లి వ్యవసాయ కార్యాలయం వద్ద జీలుగు, జనుము విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. మూడు కేంద్రాల్లో రైతులకు వెయ్యి బస్తాల విత్తనాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. మరో 2500 బస్తాల విత్తనాలు అవసరం ఉంటుందని తెలిపారు.

# సన్నబియ్యం టెండర్ల రద్దు

## - విపక్షాల పోరుతోనే రద్దు నిర్ణయం - మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్,మే28:** సన్నబియ్యం టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. సన్న బియ్యం టెండర్లను రద్దు చేసినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తమ వద్ద ఉన్న సన్నధాన్యంతో బియ్యం సరఫరా చేస్తామని పేర్కొన్నారు. దీంతో భారీ కుంభకోణానికి అడ్డుకట్ట పడిందని, ప్రభుత్వానికి భారీ మొత్తంలో నష్టం తప్పినట్టయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కావాలనే టెండర్లలో ఎక్కువ ధరలు కోట్ చేశారని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. టెండర్లు కావాలనే వేశారని, ఆరోపణలు రావడంతో రద్దుచేశారని అన్నారు. ఇటీవల గురుకులాలతోపాటు మధ్యాహ్న భోజనం పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థ టెండర్లు పిలించింది. టెండర్లలో నాలుగు సంస్థలు పాల్గొని బిడ్ దాఖలు చేశాయి. ఆయా కంపెనీలు రింగ్ అయినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నాలుగు సంస్థలు కూడా దాదాపు ఒకే ధరను కోట్ చేయడం గమనార్హం. ఒక్కో సంస్థ కేవలం 10 పైసల తేడాతో బిడ్ దాఖలు చేసినట్టు తెలిసింది. సగటున కేజీకి రూ.57 చొప్పున ధర కోట్ చేశాయి. టెండర్లను బహిర్గతం చేసిన తర్వాత ధరపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బహిరంగ మార్కెట్‌లోనే రూ.42-45 మధ్య కేజీ సన్న బియ్యం లభించే పరిస్థితి ఉంటే, రూ.57కు కొనుగోలు చేయాలన్న పౌరసరఫరాల శాఖ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. టెండర్ల మాటున రూ.330 కోట్ల కుంభకోణం జరుగుతున్నదంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆరోపించారు. ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు వెల్లువెత్తడం, ప్రజల్లోనూ దీనిపై తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కూడా సీరియస్ అయినట్టు తెలిసింది. వెంటనే సన్నబియ్యం కొనుగోలు టెండర్లను రద్దు చేయాలని అదేశించినట్టు సమాచారం. దీంతో అధికారులు టెండర్లను రద్దు చేశారు. అందుబాటులో ఉన్న ధాన్యం అమ్మేసి, బియ్యం కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలు వినిపించాయి. దీంతోపాటు ధాన్యం టెండర్లలో పాల్గొని టెండర్ దక్కించుకున్న సంస్థలే బియ్యం టెండర్లలో పాల్గొనడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.

# ప్రజాభవన్‌ను పేల్చేస్తాం

## ఆకతాయిల బెదరింపు కాల్‌గా గుర్తింపు

**హైదరాబాద్,మే28:** హైదరాబాద్ బేగంపేటలోని ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. కాసేపట్లో ప్రజా భవన్ పేలిపోతుందంటూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు మంగళవారం ఓ దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ప్రజాభవన్‌లో ఎక్కడా బాంబు దొరకకపోవడంతో అది ఫేక్ కాల్‌గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేపట్టారు. చివరికి ఆ కాల్ ఆకతాయిల పనిగా గుర్తించారు. ఫేక్ ఫోన్ కాల్‌పై మంత్రి సీతక్క స్పందించారు. తాము ప్రజలకు స్వేచ్ఛగా ప్రజాభవన్‌లోకి వచ్చే అవకాశం ఇస్తే ఇలాంటివి జరుగుతున్నాయన్నారు. ఎవరైనా రావొచ్చని తాము ప్రజాభవన్ గేట్లు ఓపెన్ చేసి పెడుతున్నామని అన్నారు. కొందరు కావాలనే ఇలాంటి కాల్స్ చేసినట్లు వెల్లడించారు. ప్రజలు తాము కష్టాలను చెప్పుకునేందుకు ప్రజాభవన్‌లోకి అందర్నీ అనుమతిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం చెకింగ్ జరుగుతోందని.. వాస్తవాలు తెలుస్తాయని సీతక్క వ్యాఖ్యానించారు.

# పదేళ్ల పాలనలో అన్నీ అడ్డదారులే

**- తన అధికారం కోసం ప్రజల ఆకాంక్షలు బలి**

**- ప్రజల ఉద్యమంతో అధికారం..వారినే అణచివేసిన వైనం - కెసిఆర్ అండ్ కో తప్పలకు శిక్షలు పడితేనే ప్రజల్లో విశ్వాసం**



**హైదరాబాద్,మే28:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ళవుతున్నది. పదేళ్ళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిందేమిటి? జరిగిన పరిణామాలేమిటి అన్నది గమనిస్తే..కెసిఆర్‌కు అధికారం కోసం ప్రజలు త్యాగం చేశారు. తన అధికారం కోసం కెసిఆర్ ప్రజలను బలిచేశారని విశ్లేషించుకోవాలి. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమాలు, ఉద్యమాల్లో పాల్గొన్న ప్రజలు, వారి ఆశలు గల్లంతయ్యాయి. ఓ కుటుంబం స్వార్థం కోసం ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారు. తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఏర్పడినప్పటి ఉత్సాహం, సంతోషం అన్ని వర్గాలకు ఎన్నో ఆశలు కల్పించింది. అయితే టిఆర్ఎస్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కరిమింగిన వెలగపండులా మారి ప్రజలను మోసం చేసింది. చేపల పెంపకం, గొర్రెల పెంపకం వంటి పథకాలతో కులాలవారీగా కులవృత్తుల అభివృద్ధి పేరుతో చేసిన మోసం అంతా ఇంతాకాదు. విద్యావంతులకు ఉపాధి కల్పించలేకపోయారు. పదేళ్ళలో విద్యావంతులు, నిరుద్యోగులు ముప్పై లక్షలు పెరిగారు. నూతన ఉద్యోగాల కల్పనతో కనీసం 5 లక్షల మంది విద్యా వంతులకు ఉపాధి కల్పించడం సాధ్యమే అయినా దానిని పక్కన పెట్టి వారిని మోసం చేశారు. ఉద్యోగం దొరికితే పెళ్లి చేసుకుంటామని లక్షలాది మంది పెళ్లిళ్లు వాయిదాలు వేసుకున్నారు. భూమి లేనివారికి మూడు ఎకరాల భూమి కొని ఇస్తామని చెప్పి అలా చెప్పలేదని కెసిఆర్ స్వయంగా బుకాయించారు. మామూలుగా ప్రభుత్వం నడిపినప్పటికీ ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడం జరిగింది. తెలంగాణలోని కోటి కుటుంబాలపై గత పదేళ్ళలో గత ప్రభుత్వం ఆరు లక్షల చొప్పున అప్పు మీద వేసింది. దీనికి కట్టే కిస్తులు, వడ్డీ బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు కేటాయించిన బ్జడెట్‌కన్నా ఎక్కువైపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు వినియోగంలోకి రాకుండానే అసలు, వడ్డీలు కట్టవలసి వస్తున్నది. డబుల్ ఇళ్ల పేరుతో దగా చేశారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎవరిని కలవాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి గత ప్రభుత్వంలో కొనసాగింది. మంత్రులకు, ఎంఎల్‌ఎలకు అధికారాలు ఇవ్వలేదు. ముఖ్యమంత్రి ఎవ్వరికీ అందుబాటులో లేకుండా పోయారు. అలా పరిపాలన కుంటుపడింది. సెక్రటేరియేట్‌కు రాని ముఖ్యమంత్రిగా కెసిఆర్ భారత దేశంలోనే పేరు తెచ్చుకున్నారు. అన్నింటికి మించి అధికారం కోసం అడ్డదారులు తొక్కారు. ఫోన్ ట్యాపింగ్‌తో వ్యవస్తను దెబ్బతీసారు. అయినా బుద్ధి కలగడం లేదు. తప్పులును ఒప్పుకోవడం లేదు. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్రూవర్ గా మారిన మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారిన వ్యక్తుల ఫోన్ల పై నిఘా పెట్టినట్లు ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో ఒప్పుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా యజమానులకు కూడా వదల్లేదని తెలిపారు. కీలక ఛానళ్ల యజమానుల ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని ట్రోలింగ్ చేసిన వారిని టా÷-గ్గ్ం÷ట్ చేసినట్లు ఇదివరకే ప్రణీత్ రావు తెలిపాడు. ఇప్పటి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేతో వివాదాలున్న శంబీపూర్ రాజుపై, కడియం శ్రీహరితో ఉన్న రాజయ్య విభేదాలపై నిఘా పెట్టామని తెలిపాడు. తాండూరు ఎమ్మెల్యేతో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులకు ఉన్న విభేదాలపైనా ఓ కన్నేసి ఉంచినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపైనా నిఘా పెట్టామన్నారు. అప్పటి బీఎస్పీ నేత ప్రవీణ్‌కుమార్, తీగల కృష్ణారెడ్డి, తీన్మార్ మల్లన్న ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు ఒప్పుకున్నారు.వారితో పాటు కాంగ్రెస్ నేత జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి, సరిత తిరుపతయ్యపై నిఘా పెట్టామన్నారు. జువ్వాడి నర్సింగరావు, వంశీకృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు ఈటల రాజేందర్, బండి సంజయ్, ఎంపీ అరవింద్ ఫాలోవర్ల ఫోన్లపై నిఘా పెట్టినట్లు రాధాకిషన్ పేర్కొన్నాడు. కొందరు మీడియా యజమానుల వాట్సప్, స్నాప్‌చాట్‌లో మాట్లాడిన వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇంటర్నెట్ ప్రొటోకాల్ డేటా రికార్డులను ప్రణీత్‌రావు విశ్లేషించారని రాధాకిషన్‌రావు అంగీకరించారు.కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు అంతే కాకుండా బీఎల్ సంతోష్‌ని అరెస్ట్ కనుక చేస్తే తన కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించవచ్చు అని అప్పటి సీఎం కేసీఆర్ భావించారని రాధాకిషన్ రావు వాంగ్మూలంలో పేర్కొన్నారు. దశాబ్ద కాలంలో కెసిఆర్ సాధించిన విజయాలు ఇవే. ఆయన అధికార దాహానికి ప్రజలు, నేతలు బలయ్యారు. తెలంగాణ ఆగమయ్యింది. అప్పులకుప్పగా మారింది. దీనికి ఆయన మూల్యం చెల్లించుకోవాల్సిందే. చేసని పత్పులపై శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు ఉంటేనే కాంగ్రెస్‌ను కూడా ప్రజలు నమ్ముతారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

**మూడ్రోజుల వేడుకలకు కెసిఆర్ ఆదేశాలు**

**హైదరాబాద్,మే28:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాలతో మూడురోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు.

ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకో నున్నారు. దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూన్ 1న వనివారం గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పిస్తారు. జూన్ 2 ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకల సభను పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలు, అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేస్తారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎగరవేస్తారు. ఆయా జిల్లాల్లోని దవాఖానలు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎక్కడిక్కడ పాల్గొనాలని సూచించారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**- ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు - బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తదితరుల నివాళి**





**హైదరాబాద్,మే28:** దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళురల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొన్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాలను మార్చిన నేత ఎన్టీఆర్ అని కీర్తించారు.రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని దుగ్గుబాటు పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని.. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళురల్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద రఘురామకృష్ణం రాజు నివాళులర్పించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ విజయం సాధించబోతోందన్నారు. ఏడు రోజుల్లో ఏపీలో టీడీపీ అధికారం చేపట్టబోతోందన్నారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి తాను ఎన్టీఆర్ అభిమానిని అని అన్నారు. 1991లో ఎన్టీఆర్‌ను కలసిన సందర్భం తన జీవితంలో మధురమైన క్షణాలు అని రఘురామ పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాదిరి మానవత్వం ఉన్న నేతలు శతాబ్దంలోనే లేరన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది అతిపెద్ద స్థాయి అని.. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవిస్తోందన్న నమ్మకం తనకుందన్నారు. అంబేద్కర్, పూలే మాదిరి.. ఎన్టీఆర్ జయంతిని కూడా రెండు రాష్ట్రాలప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని రఘురామ డిమాండ్ చేశారు. టీడీపీ నేత కంభంపాటి రామ్మోహనరావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. జూన్ 4న ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. ఏపీలో అధికారంలోకి వచ్చాక తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి గౌరవం ఉండేలా చూస్తామన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాళని కేంద్ర ప్రభుత్వానికి కంభంపాటి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ 101 జయంతి సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, ఎర్రబెల్లి దయాకర్రావు, కాట్రగడ్డ ప్రసూన, బక్కిన నరసింహులు తదితరులు నివాళురల్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన ఎర్రబెల్లి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌ను గొప్పతనాన్ని స్మరించుకున్నారు. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన నేత

**హైదరాబాద్,మే28:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం ఆయన కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్ తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందని అన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడని, ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనమని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళతామని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు.ఎన్టీఆర్ ఒక పేరు, ఒక వ్యక్తి కాదని.. ఆయనొక సంచలనమని కేంద్ర మాజీ మంత్రి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు.

## ఎన్టీఆర్ దార్శనికత నేత: మోడీ

**న్యూఢిల్లీ,మే28:** దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్మరించుకున్నారు. 'ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుణ్ణి స్మరించుకుంటున్నాం. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన.. ఎంతో దార్శనికత గల నాయకుడు. సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను ప్రజలు ఇప్పటికీ తలచుకుంటారు. ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం' అని మోదీ పేర్కొన్నారు.

## ఆర్టీవో కార్యాలయాల్లో ఎసిబి దాడులు

**హైదరాబాద్,మే28:** తెలంగాణా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆర్టీఓ కార్యాలయాల్లో, బోర్డర్ చెక్ పోస్ట్ లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని రోడ్డు రవాణా శాఖ కార్యాలయాలపై ముకుమ్మడిగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రైడ్స్ చేశారు. ఆర్టీఓ ఏజెంట్లును, ఆఫీసర్లు విచారిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట బోర్డర్ చెక్ పోస్ట్, ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం బోరజ్ చెక్ పోస్టుల దగ్గర ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు కొనసాగుతుంది. మహబూబాబాద్ లోని రవాణా శాఖ కార్యాలయంలో పది మంది ఏజెంట్లను ఏ.సి.బి అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఆర్టీఓ ఆఫీసులో పత్రాలను డిటేల్ గా పరిశీలిస్తున్నారు.

## మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లికి భారీ ఊరట

**మిగతా కేసుల్లోనూ ముందస్తు బెయిల్**

**అమరావతి,మే28:** వైసీపీ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి భారీ ఊరట లభించింది. తనపై నమోదైన హత్యాయత్నం కేసుల్లో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈవీఎం ధ్వంసం చేసిన కేసులో లభించినట్టుగానే మిగతా మూడు కేసుల్లో కూడా ముందస్తు బెయిల్ దొరికింది. ఆ కేసులో అనుసరించిన షరుతులే ఈ మూడు కేసుల్లో కూడా వర్తిస్తాయని కోర్టు తేల్చి చెప్పింది. పాల్వాయి గేటు పోలింగ్ స్టేషన్‌లో తనపై దాడికి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోత్సహించారని టీడీపీ పోలింగ్ ఏజెంట్ కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుతో ఆయనపై కేసు నమోదు అయింది. దీంతోపాటు మాచర్లలో జరిగిన వేర్వేరు ఘర్షణల్లో కూడా ఆయన్ని మొదటి ముద్దాయిగా చేరుస్తూ కేసులు రిజిస్టర్ అయ్యాయి. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. మాచర్ల అభ్యర్థిగా ఉన్నందున తాను కౌంటింగ్ ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందని అందుకే బెయిల్ ఇవ్వాలని... అసలు ఆ కేసులతో తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రత్యర్థులు వాదించారు. ఆయన ప్రోత్సాహంతోనే మాచర్లలో ఘర్షణలు జరిగాయిని వాదించారు. ఒకసారి ఆయన బయటకు వస్తే సాక్షులు ప్రభావితం అవుతారని మళ్లీ గొడవలు జరిగేందుకు ఆస్కారం ఉందని వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఏపీ హైకోర్టు ఆయనకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈవీఎం ధ్వంసం కేసులో ఇచ్చిన బెయిల్ షరుతుల దీనికి వర్తిస్తాయని పేర్కొంది. అంటే ఆయన మాచర్ల వెళ్లేందుకు అనుమతి లేదు. నర్సరావుపేట దాటి వెళ్లేందుకు ఎలాంటి అనుమతి లేదు.

## ఉత్తరాది ఓట్ల కోసం దక్షిణాదితో ప్రచారం

**అమిత్ షా వ్యాఖ్యల తీరు దారుణం**

**పిన్నెల్లి వీడియోలు ఎలా వచ్చాయో చెప్పాలి: సజ్జల**

**అమరావతి,మే28:** ఉత్తరాదిలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు దక్షిణాదిలో ఎక్కువ సీట్లు వస్తాయని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారన్నారని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. అమిత్ షా వ్యాఖ్యలు కూడా ఇదే ఉద్దేశంతో మాట్లాడి ఉండవచ్చన్నారు. రెండు రోజుల కిందట అమిత్ షా ఏపీలో పదిహేడు లోక్ సభ సీట్ల గెలవబోతున్నట్లుగా ప్రకటించారు. ఈ సంఖ్యపైనే అమిత్ షా స్పందించారు. ఈవీఎంల్లో ఫలితాలు నిక్షిప్తమయ్యాక ఊహగానాలతో లాభమేంటని సజ్జల ప్రశ్నించారు. మంగళవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మాచర్ల ఘటనలపై టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని సజ్జల ఆరోపించారు.పోలింగ్ కేంద్రంలోని పిన్నెల్లి వీడియో ఎలా బయటికి వచ్చిందో చెప్పాలన్నారు. టీడీపీ నేతలు ఈవీఎంలు ధ్వంసం చేసిన వీడియోలు ఎందుకు బయటకు రాలేదని... ఈవీఎంలు ధ్వంసం అయిన అన్నిచోట్ల వీడియోలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మాచర్ల విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరగడం లేదన్నారు. బెట్టింగ్ ల కోసం,సోషల్ మీడియా లో ప్రచారం కోసం ప్రయత్నాలు చేయడం లేదన్నారు. అన్యాయం జరిగింది కాబట్టి రీ పోలింగ్ అడిగామని, టీడీపీ ఎందుకు రీ పోలింగ్ అడగలేదని సజ్జల ప్రశ్నించారు. మా కార్యకర్తలపై జరిగిన దాడులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల కమిషన్ బాబు వైరస్ తో ఇన్ఫెక్ట్ అయిందన్నారు. బాధితులకు పార్టీ తరఫున అండగా నిలుస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఖచ్చితంగా ఆదుకుంటా మన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేసేందుకే కేంద్రంలో ఉన్న పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నట్లుందన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఓట్లు తమకే పడ్డాయని టీడీపీ ప్రచారం చేసుకుంటోందని ..కానీ ఉద్యోగులంతా తమ వెనుకే ఉన్నారని సజ్జల అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు లేనిపోని నిబంధనలు అంటగడుతున్నారని సజ్జల మండిపడ్డారు. పోస్టల్ బ్యాలెట్ పై సీఈఓ నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు ఇచ్చారన్నారు. బీజేపీ తో చంద్రబాబు పొత్తు తర్వాత బాబుకి అనుకూలంగా ఈసీ వ్యవహరిస్తుందని ఆరోపించారు. సీఎస్ ను తప్పించాలనే టాగ్గ్ంట్ తో రెండు నెలలుగా ప్రయత్నం చేస్తున్నారని సజ్జల ఆరోపించారు. ఉగ్రవాది లాగా సిఎస్ పై దాడి చేస్తున్నారన్నారు.

## రాజ్‌కోట్ అగ్నిప్రమాదంలో గేమింగ్ యజమాని అరెస్ట్

**మరో ముగ్గురు నిందితుల పరార్**

**రాజ్‌కోట్,మే28:** 28 ప్రాణాలును బలిగొన్న గుజరాత్ లోని రాజ్ కోట్ టీఆర్ పీ గేమింగ్ జోన్ అగ్ని ప్రమాద ఘటనకు సంబంధించిన ప్రధాని నిందితుడు ధవల్ కార్పొరేషన్ యజమాని ధవల్ ఠక్కర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రమాదం తర్వాత పరారీలో ఉన్న నిందితుడు ధవల్ ఠక్కర్ ను క్రైమ్ బ్రాంచి పోలీసులు, రాజ్ కోట్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆరుగురిపై కేసు నమోదు చేయగా..గేమింగ్ జోన్ యజమాని సహా ముగ్గురిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. మరోముగ్గురు పరారీలో ఉన్నారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్ కోర్టు అగ్నిప్రమాద కేసులో అరెస్టు అయిన ముగ్గురు వ్యక్తులకు 14 రోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఈ కేసులో ధవల్ కార్పొరేషన్ యజమాని ధవల్ ఠక్కర్, రేస్ వే ఎంటర్ ప్రైజెస్ అశోక్ సిన్హా జడేజా, కిరిత్ సిన్హ్ జడేజా, ప్రకాష్ చంద్ హిరాన్, యువరాజ్ సింగ్ సోలంకి, రాహుల్ రాథోడ్ నిందితులుగా ఉన్నారు. ఐపీసీ సెక్షన్లు 304,308, 337, 338, 114 ల కింద కేసులు నమోదు చేశారు. ఈ ఘటనలో ఏడుగురు అధికారులను కూడా సస్పెండ్ చేశారు. రాజ్ కోట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇద్దరు ఎస్‌ఐలు సహా ఏడుగురిని సస్పెండ్ చేశారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ఎ÷-లానింగ్ విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ జైదీప్ చౌదరి, ఆర్ఎంసి అసిస్టెంట్ టౌన్ ఎ÷-లానర్ గౌతమ్ జోషి, రాజ్‌కోట్ రోడ్లు భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎంఆర్ సుమ, పరాస్ కొఠియా, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు వీఆర్ పటేల్, ఎన్‌ఐ రాథోడ్‌లు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆయా శాఖలు జారీ చేసిన ఉత్తర్వులు. ఖీఓఅ కలవాడ్ రోడ్ ÷ర్ స్టేషన్ 'స్టేషన్ ఆఫీసర్' రోహిత్ విగోరాను సస్పెండ్ చేస్తూ ఖీఓఅ ఆ తర్వాత ఆదేశించింది. మే 25 సాయంత్రం రాజ్‌కోట్‌లోని నానా మా ప్రాంతంలోని టీఆర్‌పీ గేమ్ జోన్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో చిన్నారులతో సహా 28 మంది సజీవదహనమయిన విష యం తెలిసిందే. అగ్ని ప్రమాదాన్ని మానవ నిర్మిత విపత్తుగా గుజరాత్ హైకోర్టు పేర్కొంది.

# విభజనతో సాధించిందేమిటి ...?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు కావస్తోంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి తీసుకుంటే శూన్యమనే చెప్పాలి. రెండుగా విడిపోయిన రాష్ట్రాలపై ఆర్థిక భారం భారీగా పడింది. ఇరు రాష్ట్రాల్లో కొత్తంగా ఇద్దరేసి ఇసెంలు ఏర్పడడం మినహా ఒరిగేందేమీ లేదు. దీనికితోడు రెండు రాష్ట్రాల్లో అవినీతి విపరీతంగా పెరిగి ప్రజలకు భారంగా మారింది. తమ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రజల డబ్బును నీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేశారు. ఇకపోతే జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తి కావస్తున్నా ..కేంద్రం ఒక్కటంటే ఒక్క హామీని గట్టిగా నెరవేర్చలేదు. సరికదా లక్షల కోట్లు ఇచ్చామని లెక్కలు చెబుతోంది. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రలను తమ రాజకీయ, ఆర్థిక వనరుగా ఇరు రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల నేతలు ఉపయోగించుకున్నారు. వారు మత్రమే ఆర్థికంగా బాగు పడ్డారు. ప్రజలు చితికి పోయారు. రాష్ట్రాలు ఆర్థికంగా చితికి పోయాయి. ఇదీ విభజన గురించి క్లుప్తంగా చెప్పుకుంటే వచ్చే..సమాధానం. ఇకపోతే రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం ఇచ్చిన విభజన హామీలకు జూన్ 2తో గడువు తీరనుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇక నుండి తెలంగాణకు పరిమితం కానుంది. అక్కడ ఎపికి చెందిన భవనాలనూ తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించనున్నారు. వాటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలోనే సాధారణ పరిపాలనశాఖ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి గడువు తీరనున్న తేదీ దగ్గరపడుతున్నా 9, 10 షెడ్యూలులోని ఫిల్మ్ డెవలప్‌మెంట్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎపి భవన్, ఆర్‌టిసి, సింగరేణి, ఆస్తులకు సంబంధించిన అంశాలు పూర్తిగా తేల్చలేదు. కొన్ని భవనాలను కొలతలు తీసి, సరిహద్దులు నిర్ణయించినా పూర్తి కేటాయింపులు జరగలేదు. రాజధాని అంశాన్ని తేల్చకపోవడంతో ఇప్పటికీ ఉద్యోగులు హైదరాబాద్, విజయవాడ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇటీవల కొన్ని కార్యాలయా లను కర్నూలులో ఏర్పాటు చేసినా ఆర్థికపరమైన అంశాలపై క్లారిటీ రాలేదు. పార్లమెంటు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో రెండో తేదీతోనే విభజన చట్టాన్ని ముగించేస్తారా? లేక కొత్త ప్రభుత్వం ఏర్పాటయిందాకా ఆగుతారా? అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. విద్యుత్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ ఉంది. కేసు పెండింగ్‌లో ఉండగా విభజన హామీల అంశాన్ని పూర్తి చేస్తారా? లేక కోర్టు కేసు తేలే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగిస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు. మరోవైపు ఎపికి చెందిన ఉద్యోగులు తెలంగాణలో 1,200 మంది వరకూ ఉన్నారు. ఇక్కడ నుండి అక్కడకు వెళ్లాల్సిన ఉద్యోగులు 1,600 మందికిపైగా ఉన్నారు. మూడేళ్ల క్రితం దీనిపై రెండు ప్రభుత్వాల మధ్య సానుకూల చర్చలు జరిగాయి. ఒకట్రెండు రోజుల్లో ఉద్యోగుల మార్పిడి ఒప్పందం జరుగుతుందని అనుకుంటున్న సమయంలో అక్కడి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. దీంతో ఆ అంశం పెండింగులో ఉంది. విద్యుత్ బకాయిలకు సంబంధించి రూ.8 వేల కోట్ల అంశం ఇంకా తేల్చలేదు. దీనిపై సిఎం జగన్ గానీ, గత సిఎం చంద్రబాబు గానీ పూర్తిగా తేల్చకుండా నాన్చుడు ధోరణితో వ్యవహరించారు. పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానితోపాటు, రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు కూడా పదేళ్లలో పరిష్కరించు కోవాల్సి ఉన్నా ఇరు రాష్ట్రాల సిఎంలు పక్కన పెట్టేశారు. లేనిపక్షంలో పరస్పర అంశాల వ్యవహారం కేంద్రం పరిధిలోకి వెళ్లిపోతుంది. ఇప్పుడు ఇదో పెద్ద సమస్యగా మారింది. పెండింగ్‌లో ఉన్న సుమారు ఎనిమిది రంగాలకు సంబంధించిన అంశాలు ఇక నుండి కేంద్ర పర్యవేక్షణలోకి వెళ్లనున్నాయి. ఇప్పటి వరకూ రాష్ట్రాకి చెందిన ఎక్కువ మంది ప్రజాప్రతినిధుల అడ్రస్ హైదరాబాద్‌గానే ఉంది. సాయంత్రం అక్కడకు వెళ్లడం, ఉదయం ఇక్కడకు రావడం పనిగా పెట్టుకున్నారు. వ్యాపార లావాదేవీలు, కంపెనీల అడ్రస్‌లన్నీ హైదరాబాద్ కేంద్రంగానే నడుస్తున్నాయి. కుటుంబాలు, పిల్లల చదువులు అన్నీ దాంతోనే ముడిపడి ఉన్నాయి. అమరావతి నిర్మాణం జరిగివుంటే రాజధాని సమస్య తీరేది. ప్రజలకు కడా స్పష్టత వచ్చివుండేది. రాజధాని కూడా అభివృద్ధి జరిగితే ఉపధా, ఉద్యోగావకాశాలు వచ్చివుండేవి. కానీ అలా జరగలేదు. గత పదేళ్లుగా అమరావతిపై నాన్చవేత ధోరణితో కాలక్షేపం చేశారు. అమరావతి కాకుండా జగన్ తనహయాంలో మూడు రాజధానులు అంటూ కొత్త చర్చ తెచ్చారు. దీంతో అసలు రాజధాని అన్నది లేకుండా పోయింది. జూన్ రెండు లేదా కొత్త ప్రభుత్వం వచ్చి పార్లమెంటు చేసిన ఒప్పందం ప్రకారం నిర్ణయం తీసుకుని హైదరాబాద్‌ను తెలంగాణకు అప్పగించేస్తే ఇప్పుడు ఎపిలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల అడ్రస్‌లన్నీ వేరే రాష్ట్రంలోనే ఉండనున్నాయి. జూన్ రెండు తరువాత ఇదే కీలక అంశంగా ముందుకు రానుంది. ఇవన్నీ తీరని సమస్యలు అయితే..కేంద్రం ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేరలేదు. ఇరు రాష్ట్రాల సిఎంలను గుప్పిట్లో పెట్టుకుని మోడీ తనకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిం చారు. విబజన హామీలను తుంగలో తొక్కారు. అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం, వెనకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపు, ప్రత్యేకహోదా అన్ని మంటకలిశాయి. వాటిపై ఎక్కడా ప్రస్తావన లేదు. మొన్నటి ఎన్నికల్లో కూడా ఈ అంవాలను ప్రస్తావించలేకపోయారు. ఇలా కేంద్రం తీరుతో ఇరు తెలుగు రాష్ట్రాలు కూడా భారీ నష్టపోయాయి. ఇటు సిఎంలు, అటు ప్రధాని తీరు వల్ల రాజకీయ లక్ష్యం నెరవేరింది తప్ప..ప్రజల ఆకాంక్షలు మాత్రం నెరవేరలేదు. ప్రాంతీయ పార్టీలను పెట్టుకున్న కెసిఆర్, జగన్ కుటుంబాలు బాగు పడ్డాయి.. వారిని నమ్ముకున్న నేతలు, అనుయాయులు బాగు పద్దారు. కానీ రెండు రాష్ట్రాల ప్రజలు మాత్రం ఘోరంగా మోసపోయారు. విభజనతో ఏమి సాధించామో చెప్పుకోలేని వైఫల్యాలను మూటకట్టు కున్నాం.

# జగన్ సర్కార్‌పై నిరుద్యోగల స్పందన

## - డిఎస్సీ, ఉద్యోగాల కల్పనలో విఫలంపై నిరాశ - 4న ఫలితాలతో వెల్లడి కానున్న మనోగతం



**అమరావతి,మే27:** మరో నాలుగైదు రోజుల్లో..అంటే జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికలు జగన్ సమర్థతకు పరీక్ష కాబోతున్నాయి. సిఎంగా యాన 99శాతం పనులు లేదా హామీలు పూర్తి చేశానిన ప్రకటించారు. పనులు లేదా హామీలంటే నేరుగా డబ్బులు వేయడం అన్నది ఆయన నిఘంటువు అర్థం. డబ్బులు వేయడమే పాలన అయితే అందుకు సిఎంలు అవసరం లేదు. ప్రభుత్వం కూడా అసవరం లేదు. గత ఐదేళ్లో రాష్ట్రం పూర్తిగా దివాళా తసింది. 7లక్షల కోట్లకు పైగానే అప్పులు చేసినట్లు తేలింది. నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు వేసేందుకు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారు. మటట్ఇ, ఇసుక, మద్యం, గంజాయి వ్యాపారాలు బాగుపడ్డాయి. అడ్డగోలుగా రాష్ట్రంపై మాఫియా దండెత్తింది. నిలదీసిన వారిని నిలువునా చీల్చారు. ఉద్యోగాల కల్పన జరగలేదు. రాజధాని లేకుండా పోయింది. పోలవరం పడకేసింది. ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని జరగలేదు. అయితే దీనిని ప్రజలు ఎలా స్వీకరించారన్నది తేలనుంది. ఇదే అభివృద్ధి అనుకుంటే ప్రజలు జగన్‌కు బ్రహ్మరథం పట్టివుంటారు. కాదనుకుంటే ఓటర్లు మరో రకంగా స్పందించది ఉంటారు. ఇదంతా మరో ఐదు రోజుల్లో తేలనుంది. ఎన్నికల ముందు డిస్సీ వంటి ఉద్యోగాల ప్రకటన చేసినా అది కార్యరూపం దాల్చలేదు. ఐదేళ్లుగా కాలయాపన చేసి ఇప్పుడు ప్రకటించడం, అది కోర్టుల్లో నలిగి వాయిదా పడడం వంటివి జగన్ అసమర్థతకు నిర్శనంగా చూడాలి. జగన్ ఎన్నికల ఎత్తుగడగా విమర్శలు చేస్తున్నారు. తాము అధికారంలోకి రాకమునుపు, చంద్రబాబు ఏలుబడిలో రాష్ట్రం ఉన్నప్పుడు- ఉద్యోగ, నిరుద్యోగ బృందాల ఆకట్టుకునేలా జగన్ ప్రకటన చేశారు రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా, వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చీ రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించారు. కానీ, పీఠం ఎక్కాక ఆ విషయం పూర్తిగా మర్చిపోయారు. ఎన్నికల ధంకా మోగడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఎంపిక పక్రియను ప్రకటించింది. మొత్తం 6,100 పోస్టులను భర్తీ చేస్తామని, దశల వారీగా టెట్, ఆ తదుపరి డీఎస్సీ నిర్వహిస్తామని, నోటిఫికేషన్ వెలువరించింది. భారీగా ఆశల కల్పించి వారిమీద నీళ్లు కుమ్మరించిన నిరాశా భావన వారిని ఆవరించింది. అభ్యర్థుల ఆశలకు తగ్గట్టుగా కాక అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా, తూతూ మంత్రంగా ఈ ప్రకటన ఉండటమే అందుకు కారణం. ఏదో ఒక విధంగా నిరుద్యోగులను మభ్యపెట్టడమే జగన్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపించింది. దీనిపై నిరుద్యోగులు ఎలా స్పందిచారన్నది కూడా తేల్చబోతున్నారు. అదే సమయంలో 2025 జూన్ నుంచి అంతర్జాతీయ స్థాయి బోధన అందిస్తున్నామంటూ ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) ప్రతినిధులతో ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రయివేటును చొప్పించటమే అవుతుంది. ఇప్పటికే బైజూస్‌తో ఒప్పందం ఉండనే ఉంది. ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులను కుదించటం, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి కార్పొరేట్లను చొప్పించటం ఆందోళన కలిగించే అంశం. వివిధ వృత్తివిద్యల్లో శిక్షణ పొందిన వారు, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారూ అందుకు తగిన ఉద్యోగాల్లో చేరి, స్థిరపడాలనుకోవడం సహజం. కానీ, అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే అప్పట్లో గొప్పగా చెప్పారు. ఏడాది కాలం గడిచినా అందులో నాలుగో వంతు అయినా అమల్లోకి రాలేదు. ఒకపక్క పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నప్పుడు చేయాల్సింది చేయకుండా తాము చేసిందే గొప్పన్నట్టు ప్రచారం వేసుకోవడం అర్థరహితం. విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు హంగులూ అలంకరణ, ఇత్యాది అంశాలపై ప్రచారార్భాటం చేశారు. బోధనకు అవసరమైన పోస్టుల భర్తీని మాత్రం సంపూర్ణంగా విస్మరించారు. దీంతో, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఐదారు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు మరో ఐదేళ్ల వయసు మీరింది. ప్రభుత్వ ఉద్యోగం పొందగలమన్న ఆత్మవిశ్వాసం వారిలో రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఈ దశలో ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి, కంటితుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించటం, అది కోర్టుల కారణంగా ఆగిపోవడం నిరుద్యోగులను మోసగించటమే! ఇవన్నీమొన్నటి ఎన్నికల్లో అంశాలుగా మారాయి. వీటిపై ప్రజలు ఎలా స్పందించారన్నది కూడా తేలనుంది. 4న బాక్సులు విప్పితే ప్రజల మనోగతం ఏంటన్నది సుస్పష్టం కానుంది.

# ఎపిలోనూ ఎన్‌డిఎ పాలన ఏర్పాటు

## - వచ్చేది మళ్లీ మోడీ ప్రభుత్వమే - ఎండాకాలం ఎన్నికలకు ఇక ముగింపు పలుకుతాం
## - జమిలి ఎన్నికలతో వరుస ఎన్నికలకు స్వస్తి - కేంద్రహోమంత్రి అమిత్ షా స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,మే27:** విభజన సందర్భంగా ఎపికి ఒనగూర్చే ప్రయోజనాల విషయంలో కేంద్రం ఓ రకంగా చేతులు ఎత్తేసిందనే చెప్పాలి. కానీ చాలానే చేశామని బిజెపి ప్రకటించుకుంది. పైగా విశాఖ ఉక్కును తెగనమ్మే ప్రయత్నం చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి వైఫల్యాలు అనేకం. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా ఒక్కటంటే ఒక్క మేలు చేయలేదు. అయినా ఎపిలో గణనీయంగా సీట్లు గెల్చుకో బోతన్నట్లు కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా వచ్చేది ఎన్డీయే సర్కారేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీలతో కలిసి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందని సంపూర్ణ ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో తాము దాదాపు 17 లోక్‌సభ స్థానాలను గెల్చుకుంటామనీ విశ్వాసం వ్యక్తం చేశారు. సార్వత్రిక సమరంలో దేశవ్యాప్తంగా 400కుపైగా సీట్లు సాధిస్తామన్నారు. దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సమయం వచ్చేసిందని షా అన్నారు. వాటితో ఎన్నికల వ్యయం దిగివస్తుందని పేర్కొన్నారు. మండే ఎండల్లో కాకుండా, మరేదైనా సమయంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడంపై కూడా దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్‌లలోనూ ఈ దఫా కమలదళం ప్రభుత్వాలను ఏర్పాటుచేస్తుందని జోస్యం చెప్పారు. ఓ ప్రముఖ వార్తాసంస్థతో ఆయన పలు అంశాలపై మాట్లాడుతూ ఎపిలో ఎన్‌డిఎ అధికారంలోకి వస్తుతందని అన్నారు. ఈసారి అధికారంలోకి వచ్చాక.. ఐదేళ్ల కాలంలో విస్తృత సంప్రదింపుల అనంతరం దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని తాము అమలు చేయనున్నట్లు షా చెప్పారు. భాజపా అధికారంలో ఉన్న రాష్టాల్లోన్రే కాకుండా, విపక్ష పార్టీల పాలనలోని రాష్టాల్లోన్రూ ఈ దఫా తమకు మెరుగైన ఫలితాలు వస్తాయని షా ధీమాగా పేర్కొన్నారు. 147 సీట్లున్న ఒడిశా అసెంబ్లీలో కమలదళం 75 స్థానాలు గెల్చుకుంటుందని అంచనా వేశారు. ఆ రాష్ట్రంలో 16-17 ఎంపీ సీట్లను తమ ఖాతాలో వేసుకుంటామని జోస్యం చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 17, పశ్చిమ బెంగాల్‌లో 24-32 లోక్‌సభ స్థానాలు ఎన్డీయేకు దక్కుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. యూసీసీని అమల్లోకి తీసుకురావాల్సిన బాధ్యతను రాజ్యాంగ నిర్మాతలు పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల భుజస్కంధాలపై ఉంచారని షా పేర్కొన్నారు. రాజ్యాంగ పరిషత్ నిర్దేశిరచిన మూలసూత్రాల్లో యూసీసీ కూడా ఉందని చెప్పారు. తమ సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక.. అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపి వచ్చే ఐదేళ్లలో దాన్ని అమల్లోకి తీసుకొస్తుందని స్పష్టం చేశారు. సాయుధ బలగాల్లో నియామకం కోసం మోదీ సర్కారు తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటాన్ని షా తప్పుబట్టారు. అగ్నిపథ్ కంటే ఆకర్షణీయ పథకం యువతకు ఇంకొకటి ఉండదన్నారు. నాలుగేళ్ల సర్వీసు అనంతరం పదవీవిరమణ పొందే అగ్నివీర్‌లకు రిజర్వేషన్ కారణంగా కేంద్ర సాయుధ పోలీసు దళాల్లో ఉద్యోగావకాశాలు 7.5 రెట్లు అధికంగా ఉంటాయని తెలిపారు. అగ్నిపథ్‌ను సరిగా అర్థం చేసుకోకుండా.. దాన్ని రద్దు చేస్తామని హామీ ఇస్తున్న రాహుల్‌గాంధీని చూస్తుంటే జాలేస్తోందన్నారు. ఏకీకృత వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానాన్ని తీసుకొస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇస్తోందని షా తెలిపారు. ధనవంతులు ఉపయోగించే విలాస వస్తువులపై, పేదలు వాడే సరకులపై ఒకే పన్ను రేటును అమల్లోకి తీసుకురావడం ఎలా సముచితమని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికల్లో తామేమీ మతం ఆధారిత ప్రచారం చేయడం లేదని షా స్పష్టం చేశారు.

ఒకవేళ ముస్లిం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడటం, ఆర్టికల్-370 రద్దును చూపుతూ ఓట్లు అడగడం, యూసీసీని అమలు చేస్తామని చెప్పడం మతం ఆధారిత ప్రచార కార్యకలాపాలే అయితే.. భాజపా అలాంటి ప్రచారం చేసిందని, ఇకముందూ కొనసాగిస్తుందని స్పష్టంచేశారు.

# బెయిల్ వారం రోజులు పొడిగించండి

## సుప్రీంను అభ్యర్థించిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,మే27:** లోక్‌సభ ఎన్నికలనేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేజ్రీవాల్ తన మధ్యంతర బెయిల్‌ను 7 రోజులు పొడిగించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే అరవింద్ కేజ్రీవాల్ అనారోగ్యంతో బాధపడుతున్నారని అందుకే పొడిగించాలని చెప్పారు. తనను అరెస్ట్ చేసిన తర్వాత బరువు 7 కిలోలు తగ్గానని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం తనకు తీవ్రమైన వ్యాధి లక్షణాలు ఉన్నాయన్నారు. అందుకే తాను పీఈటీ-సీటీ స్కాన్ సహా పలు పరీక్షలు చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో టెస్టులు చేయించుకోవడానికి మరో 7 రోజులు గడువు కావాలని సుప్రీంకోర్టును కోరారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు. సుప్రీంకోర్టు జూన్ 1 వరకు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న కేజ్రీవాల్ లొంగిపోవాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మాత్రమే అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ(ఇఆ) అరెస్టు చేసింది. అప్పటి నుంచి ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. ఈుదాపు 51 రోజుల తర్వాత అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి బయటకు వచ్చారు. సుప్రీంకోర్టు అయనకు 21 రోజులు మాత్రమే రిలీఫ్ ఇచ్చింది. సుప్రీంకోర్టులో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ ప్రభుత్వం 2021-22కి సంబంధించిన లిక్కర్ పాలసీని రూపొందించి అమలు చేయడంలో అవినీతి, మనీలాండరింగ్ జరిగిందని ఈ కేసులో ఆరోపణలున్నాయి.

# మాజీమంత్రి యెర్నేని సీతాదేవి కన్నుమూత

## - గుండెపోటుతో హైదరాబాద్‌లో మృతి
## - సంతాపం తెలిపిన చంద్రబాబు తదితరులు



**హైదరాబాద్,మే27:** మాజీ మంత్రి, విజయ డెయిరీ డైరెక్టర్ యెర్నేని సీతాదేవి కన్నుమూశారు. హైదరాబాద్‌లో సోమవారం ఉదయం గుండెపోటుతో ఆమె తుదిశ్వాస విడిచారు. సీతాదేవి స్వస్థలం ఏపీలోని కైకలూరు మండలం కోదూరు. ముదినేపల్లి నుంచి తెదేపా తరపున ఆమె రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఎన్టీఆర్ కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. సీతాదేవి మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. సీతాదేవి మృతిపట్ల తెదేపా అధినేత చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యాశాఖ మంత్రి సీతాదేవి తనదైన ముద్రవేశారని చంద్రబాబు కొనియాడారు. ఆ తర్వాత సీతాదేవి బీజేపీలో చేరారు. సీతాదేవి మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. యెర్నేని సీతాదేవి మాత్రమే కాకుండా ఆమె కుటుంబం కూడా రాజకీయ నేపథ్యం ఉన్నదే కావడం గమనార్హం. ఆమె భర్త నాగేంద్రనాథ్ ఆంధ్రప్రదేశ్ రైతాంగ సమాఖ్య, కొల్లేరు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా, కృష్ణా, గోదావరి, పెన్నార్ డెల్టా డ్రెయినేజీ బోర్డు సభ్యుడిగా పని చేశారు. నాగేంద్రనాథ్ ఏడాది క్రితం మరణించారు. నాగేంద్రనాథ్, సీతా దేవి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# బెంగుళూరు డ్రగ్స్ కేస్‌లో మరో ట్విస్ట్

## జ్వరంతో విచారణకు రావడం లేదన్న నటి హేమ

**హైదరాబాద్,మే27:** బెంగుళూరు డ్రగ్స్ కేస్‌లో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. పోలీసుల విచారణకు నటి హేమ డుమ్మా కొట్టారు. విచారణ కు హాజరయ్యేందుకు సమయం కావాలని హేమ కోరినట్టుగా తెలుస్తోంది. తాను వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నానని బెంగుళూరు సీసీబీకి హేమ లేఖ రాసింది. హేమ లేఖను సీసీబీ పరిగణలోకి తీసుకుంది. హేమకు మరో నోటీస్ ఇచ్చేందుకు బెంగుళూరు పోలీసులు సిద్ధమయ్యారు.బెంగుళూరు రేవ్ పార్టీ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఈ రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకున్న 8 మందికి సీసీబీ నోటీసులు జారీ చేసింది. వారంతా బెంగళూరు సీసీబీ ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. నోటీసులు అందుకున్న వారిలో నటి హేమ కూడా ఉంది. ఈ రేవ్ పార్టీలో పాల్గొన్న తెలుగు వారందరికీ పాజిటివ్ అని తేలింది. వీరిలో నటి హేమతో పాటు ఆషీరాయ్, పార్టీ నిర్వహించిన వాసుతో పాటు పలువురు ఉన్నారు. అయితే హేమ మాత్రం తాను రేవ్ పార్టీలో లేనంటూ బుకాయించింది. హైదరాబాద్‌లోని ఓ ఫామ్ హౌస్‌లో ఉన్నానంటూ వీడియో రిలీజ్ చేసింది. కట్ చేస్తే బెంగుళూరు పోలీసులు హేమ ఫోటోను రిలీజ్ చేశారు. అంతే సీన్ మాత్రం రివర్స్. హేమ ఈ పార్టీకి తన పేరుతో కాకుండా కృష్ణవేణి అనే పేరుతో హాజరైంది. పోలీసు రికార్డుల్లోనూ హేమ పేరు కృష్ణవేణిగా నమోదు చేయడం జరిగింది.

# రెండు వేర్వేరు ప్రమాదాల్లో 8మంది దుర్మరణం

## తిరుపతి, కృష్ణా జిల్లాల్లో కారు ప్రమాదాలు

**తిరుపతి,మే27:** ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి, కృష్ణా జిల్లాలో జరిగిన దుర్ఘటనల్లో కారులో వెళ్తున్న వారు కన్నుమూశారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎం కొంగరవారిపాలెంలో కల్వర్ట్‌ను కారు ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో నలుగురు ఘటనా స్థలంలోనే చనిపోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం సమయంలో మూడు మృతదేహాలు కారులో ఇరుక్కున్నాయి. వాటిని తీసేందుకు అధికారులు, స్థానికులు తీవ్రంగా శ్రమిచారు. దారి కనిపించకపోవడం అతివేగమే ఈప్రమాదానికి కారణంగా పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతులంతా నెల్లూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం కోడూరుపాడు హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపు తప్పి లారీని ఢీకొట్టింది. నలుగురు స్పాట్‌లోనే చనిపోయారు. మరో వ్యక్తి తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న హనుమాన్ జంక్షన్ సిఐ అల్లు లక్ష్మీ నరసింహమూర్తి, వీరవల్లి ఎస్ ఐ చిరంజీవి తన పోలీసులు తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిం చారు. కొవ్వూరు నుంచి తమిళనాడు కారులో వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా చెబుతున్నారు. మృతుల వివరాలు స్వామినాథన్ (40), రాకేష్ (12) రాధప్రియ(14),గోపి(23) అక్కడిక్కడే మృతి చెంద గా సత్య (28) (స్వామినాథన్ భార్య) తీవ్రంగా గాయపడ్డారు. కాకినా డలో కూడా ఓ కారును బస్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు స్పాట్‌లోనే చనిపో యారు. వీళ్లంతా విజయనగరం వాసులుగా గుర్తించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎన్నికల కౌటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

**హైదరాబాద్,మే27:** ఓట్ల లెక్కింపునకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 4న ఓట్ల లెకింపు ఏర్పాట్లపై ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్ కుమార్ వ్యాస్ అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు.

## జోకులేసినవారికి

# ఇచ్చి పడేశా!



ఐపీఎల్ 2024 మినీ వేలంలో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఏకంగా రూ. 24.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఇంత మొత్తం అవసరమా?, ఒక్కో బంతికి అన్ని లక్షలా? అంటూ అటు కేకేఆర్‌పై.. ఇటు స్టార్క్‌పై జోకులు పేలాయి. అందుకు తగ్గట్టుగానే లీగ్ స్టేజ్‌లో పెద్దగా ప్రభావం చూపలేదు. 12 మ్యాచుల్లో కేవలం 12 వికెట్స్ మాత్రమే తీశాడు. కొన్ని మ్యాచ్‌లలో అయితే భారీగానే పరుగులు ఇచ్చుకున్నాడు. అయ్యితే కీలక నాకౌట్‌లలో మాత్రం రెచ్చిపోయాడు. రెండు మ్యాచుల్లోనే 5 వికెట్లు తీశాడు. అద్భుత బౌలింగ్‌తో ఐపీఎల్ 2024 ఫైనల్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు కైవసం చేసుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్న సందర్భంగా తన పారితోషికంపై చాలా ట్రోల్స్ వచ్చాయని మిచెల్ స్టార్క్ తెలిపాడు. నాకౌట్‌లలో రాణించడంతో సంతోషంగా ఉందన్నాడు. 'కోల్‌కతాకు ఇదొక అద్భుతమైన సీజన్. ఫైనల్‌లో రెండు అత్యుత్తమ టీమ్స్ తలపడ్డాయి. ఐపీఎల్ 2024 ఆరంభం నుంచి ప్రతి మ్యాచ్ బాగా సాగింది. అత్యుత్తమ బ్యాటర్లు, బౌలర్లు మా జట్టులో ఉన్నారు. నిలకడగా ఆడుతో.. ప్రతి ఒక్కరూ జట్టు విజయాల్లో భాగం అయ్యారు. ఫైనల్ మ్యాచ్‌లో మేం టాస్ ఓడిపోయినప్పటికీ.. బౌలింగ్ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాం' అని స్టార్క్ తెలిపాడు. 'రెండు రోజుల కిందట చెపాక్ పిచ్‌పై జరిగిన మ్యాచ్‌ను గమనించాం. పిచ్ ఎలా స్పందిస్తుందన్న అంశం మాకు అర్థం కాలేదు. దాంతో మ్యాచ్ పరిస్థితులకు త్వరగా అలవాటు పడాలని నిర్ణయించుకున్నాం. శ్రేయస్ అయ్యర్ రూపంలో మాకు అద్భుతమైన కెప్టెన్ ఉన్నాడు. బౌలర్లను, ఫీల్డర్లను ఎలా వాడుకోవాలో అతడికి బాగా తెలుసు. టోర్నీ ప్రారంభానికి ముందు నా పారితోషికంపై చాలా జోకులు వచ్చాయి. నేను ఐపీఎల్‌లో ఆడి చాలా ఏళ్లయింది. మొదట్లో నాపై భారీగా అంచనాలు ఉండేవి. వాటిని మేనేజ్ చేయగలిగా. విజయంలో నా పాత్ర ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. జట్టు విజేతగా నిలవడం కోసం ప్లేయర్లతో పాటు సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. భవిష్యత్తులో అన్ని ఫార్మాట్లలో ఆడకపోవచ్చు కానీ.. తప్పకుండా ఫ్రాంఛైజీ క్రికెట్‌లో ఆడుతా' అని మిచెల్ స్టార్క్ చెప్పుకొచ్చాడు.

## అంబటి రాయుడు

## ఓ జోకర్: కేవిన్ పీటర్సన్

టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడిని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్, ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మాథ్యూ హెడెన్ ఓ ఆట ఆడుకున్నారు. లైవ్ షోలో.. రాయుడి ద్వంద వైఖరిని ఎండగడుతూ విమర్శలు గుప్పించారు. అంబటి రాయుడు ఓ జోకర్ అంటూ కెవిన్ పీటర్సన్ అతన్ని తీసిపారేసాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఐపీఎల్ 2024 సీజన్‌లో కేకేఆర్ ఛాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఆదివారం చెపాక్ వేదికగా ఏకపక్షంగా సాగిన ఫైనల్లో కేకేఆర్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ముచ్చటగా మూరోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఈ మ్యాచ్ అనంతరం మాథ్యూ హెడెన్, కెవిన్ పీటర్సన్, స్టార్ స్పోర్ట్స్ హోస్ట్ మయాంతి లాంగర్‌తో కలిసి మాట్లాడిన రాయుడు.. కేకేఆర్‌ను ప్రశంసిస్తూనే ఆర్‌సీబీ, విరాట్ కోహ్లీపై విమర్శలు గుప్పించాడు. ఆరెంజ్ క్యాప్‌లతో టైటిల్ గెలవలేమని, సమష్టి ప్రదర్శనలే ఛాంపియన్‌గా నిలబెడుతాయని చెబుతూ.. ఈ సీజన్‌లో కోహ్లీ చేసిన 741 పరుగులను తక్కువ చేస్తూ మాట్లాడాడు. అంతటితో ఆగకుండా ఆర్‌సీబీ టైటిల్ గెలవాలంటే కోహ్లీ తన అత్యుత్తమ ప్రమాణికాలను తగ్గించుకోవాలని, కుర్రాళ్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసేందుకు తక్కువ పరుగులు చేయాలని సూచించాడు. ఈ వ్యాఖ్యలతో పాటు మ్యాచ్‌కు ముందు ఆరెంజ్ జాకెట్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు సపోర్ట్ చేసిన రాయుడు.. కేకేఆర్ విజయానంతరం పర్పుల్ కలర్ జాకెట్ ధరించడంతో అతన్ని పీటర్సన్, మాథ్యూ హెడెన్ ఓ ఆట ఆడుకున్నారు. ఆర్‌సీబీ, కోహ్లీని ఉద్దేశించి అతను చేసిన వ్యాఖ్యలను, సన్‌రైజర్స్‌కు మద్దతు తెలిపి ఓడిపోవడంతో యూటర్న్ తీసుకోవడాన్ని ప్రస్తావిస్తూ రాయుడిని ఎగతాళి చేశారు. కెవిన్ పీటర్సన్ అయితే రాయుడిని ఓ జోకర్‌గా అభివర్ణించాడు. లైవ్ టీవీలో ఇద్దరు దిగ్గజాలు పరువు తీస్తుండటంతో రాయుడు ఏం చేయలేకపోయాడు. 'ఈ ఇద్దరూ నన్ను ఎగతాళి చేస్తున్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వాళ్లతో కలిసి పని చేయడం భారతీయులకు సెట్ అవ్వదు'అని పేర్కొన్నాడు.

# గంభీర్ తాత్వికతతో కూడిన పోస్ట్..



ఐపీఎల్ 2024 టైటిల్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ గెలుచుకోవడంతో ఆ జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్‌ది కీలక పాత్ర. ఆ జట్టు ఆటగాళ్లతో పాటు క్రికెట్ ఎక్స్‌పర్ట్స్, ఫ్యాన్స్ ఇదే విషయాన్ని చెబుతున్నారు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ మైదానంలో తన ప్రణాళికలను అమలుపర్చినప్పటికీ తెర వెనక వ్యూహ రచన మాత్రం గౌతమ్ గంభీర్‌దే. చాలా మ్యాచ్‌ల్లో ఈ విషయం స్పష్టమైంది. సీజన్ ప్రారంభం నుంచే టైటిలే లక్ష్యంగా పని ప్రారంభించిన గంభీర్.. కేకేఆర్‌ను పూర్తిగా మార్చేసాడు. గత మూడు సీజన్లలో కనీసం ప్లే ఆఫ్స్ చేరలేకపోయిన కేకేఆర్.. గంభీర్ రాకతో ఛాంపియన్‌గా నిలిచింది. ఈ సీజన్‌లో కేకేఆర్ కేవలం మూడు మ్యాచ్‌ల్లోనే ఓటమిపాలైందంటే ఆ జట్టు ఎంతలా ఆధిపత్యం చెలాయించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడూ సీరియస్‌గా ఉండే గంభీర్.. టైటిల్ గెలిచిన అనంతరం చిరునవ్వులు చిందించాడు. సునీల్ నరైన్‌తో కలిసి ఆనందాన్ని పంచుకున్నాడు. ఇద్దరిని ఒకరినొకరు ఎత్తుకున్నారు. కేకేఆర్ ఓనర్ షారూఖ్ ఖాన్ సైతం గంభీర్‌ను ప్రశంసిస్తూ ఓ ముద్దు పెట్టాడు. సునీల్ నరైన్‌ను ఓపెనర్‌గా ఆడించడం.. ఆండ్రీ రస్సెల్ గతంలో మాదిరి చెలరేగడం, మిచెల్ స్టార్క్‌ను రూ. 24.75 కోట్లు పెట్టి కొనుగోలు చేయడంతో పాటు అతనిపై పూర్తి నమ్మకం ఉంచడం గంభీర్ మార్క్ నిర్ణయాలుగా చెప్పవచ్చు. ఈ విజయానంతరం ఏం మాట్లాడని గంభీర్.. ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టాడు. ఇప్పుడు అది సోషల్ మీడియా వేదికగా వైరల్‌గా మారింది. 'ఎవరి ఆలోచనలు, చర్యలు సత్యంపై ఆధారపడి ఉంటాయో వారికి ఇప్పటికీ శ్రీకృష్ణుడే రథసారథి'అంటూ హిందీలో చేసిన తాత్వికతతో కూడిన పోస్ట్‌ను పంచుకున్నాడు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. అయితే ఈ పోస్ట్ వెనుక ఉద్దేశం ఏంటనేది మాత్రం అర్థం కావడం లేదు. 2011, 2007 టీ20 ప్రపంచకప్‌లను భారత్ అందుకోవడంలో గంభీర్‌ది కీలక పాత్ర. ఈ రెండు మెగా ఫైనల్లో గంభీర్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. కానీ అతనికి రావాల్సిన గుర్తింపు రాలేదు. కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకే ఈ క్రెడిట్ దక్కింది. ఈ విషయంలో గంభీర్.. చాలా సార్లు అసంతృప్తిని వ్యక్తం చేశాడు. అయితే తాజా విజయంతో అంతటి కంటే ఎక్కువ పేరు వచ్చిందని నెటిజన్లు గంభీర్‌ను ప్రశంసిస్తున్నారు. ఇది దేవుడు రాసిన రాతని, ఎవరూ తప్పించుకోలేరని కామెంట్ చేస్తున్నారు. గతంలో కేకేఆర్ కెప్టెన్‌గా 2012, 2014 సీజన్ల టైటిళ్లను అందుకున్న గంభీర్.. 10 ఏళ్ల నిరీక్షణ తర్వాత మెంటార్‌గా మరో సారి తన జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టాడు. కేకేఆర్ విజయంలో గంభీర్‌ది కీలక పాత్రని కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, నితీశ్ రాణా కొనియాడారు. 'గంభీర్‌ను మెంటార్‌గా ప్రకటించినప్పుడు సంతోషం వ్యక్తం చేస్తూ ఓ మెసేజ్ పంపాను. దానికి ఆయన థ్యాంక్స్ చెబుతూనే.. చేతిలో ట్రోఫీతో పోడియంపై నిలబడితేనే సంతోషిస్తానని బదులిచ్చారు. ఆ రోజు రానే వచ్చింది.'అని నితీష్ రాణా గుర్తు చేసుకున్నాడు. రింకూ సింగ్, సునీల్ నరైన్ సైతం గంభీర్ వల్లే టైటిల్ గెలిచామని తెలిపారు.

## మిచెల్ స్టార్క్ మమ్మల్ని దెబ్బ కొట్టాడు: పాట్ కమిన్స్



ఐపీఎల్ 17వ సీజన్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ తమను దెబ్బకొట్టాడని సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి పాట్ కమిన్స్ తెలిపాడు. కోల్‌కతానైట్ రైడర్స్ బౌలర్లు చాలా అద్భుతంగా బౌలింగ్ వేశారని ప్రశంసించాడు. చెన్నై పిచ్ 200 ప్లస్ వికెట్ కాదని, 160 పరుగులు చేసి ఉంటే మ్యాచ్ రేసులో ఉండేవాళ్లమన్నాడు. ఐపీఎల్ టోర్నీలో ఆడటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని కమిన్స్ చెప్పుకొచ్చాడు. ఎస్ఆర్‌హెచ్ నిర్దేశించిన 114 పరుగుల లక్ష్యాన్ని కోల్‌కతా 10.3 ఓవర్లలోనే 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. దాంతో కోల్‌కతా ఖాతాలో మూడో ఐపీఎల్ ట్రోఫీ చేరింది. మ్యాచ్ అనంతరం ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ పాట్ కమిన్స్ మాట్లాడుతూ%ౌ% 'కోల్‌కతా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. దురదృష్టవశాత్తు నా సహచరుడు మిచెల్ స్టార్క్ మరోసారి విజృంభించాడు. ఈరోజు మేం అనుకున్న విధంగా ఆడలేకపోయాం. కొన్ని బౌండరీలను కొట్టి ఉంటే పరిస్థితి వేరేగా ఉండేది. మాకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా బౌలింగ్ చేశారు. అహ్మదాబాద్‌లో గత వారం మాదిరిగానే.. వారు బాగా బౌలింగ్ చేశారు. ఈ విజయం పూర్తి క్రెడిట్ బౌలర్లదే. ఇది మంచి బౌలింగ్ వికెట్. 200 ప్లస్ వికెట్ కాదు. మేం 160 పరుగులు చేసి ఉంటే రేసులో ఉండేవాళ్లం' అని అన్నాడు. 'ఈ సీజన్‌లో మాకు చాలా సానుకూలాంశాలు ఉన్నాయి. కుర్రాళ్లు తమ సత్తాను నిరూపించుకొనేందుకు ఉత్సాహం చూపారు. 250 పైగా స్కోర్లను మేం మూడుసార్లు సాధించాం. అంటే మా బ్యాటర్ల ఆటతీరు ఏ స్థాయిలో ఉందోఅర్థమచేసుకోవచ్చు. తీవ్ర ఒత్తిడిలోనూ పోరాటపటిమ చూపించాం. భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, జయ్‌దేవ్ ఉనద్కత్ వంటి బౌలర్లతో పని చేయడం చాలా బాగుంది. ఇలాంటి పెద్ద టోర్నీలో ఆడటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ప్రతి సంవత్సరం మరింత మెరుగ్గా ఐపీఎల్ జరుగుతుంది' అని కమిన్స్ పేర్కొన్నాడు. ఫైనల్‌లో స్టార్క్ 3 ఓవర్లలో రెండు వికెట్స్ తీసి 14 పరుగులు మాత్రమే ఇచ్చాడు.

# నిఫ్టీ, సెన్సెక్స్ సరికొత్త రికార్డు

### మొదటిసారిగా 76000 మార్క్ సెన్సెక్స్




**న్యూఢిల్లీ,మే27:** సోమవారం స్టాక్ మార్కెట్ల సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9.27 గంటల సమయంలో సెన్సెక్స్ 142 పాయింట్ల లాభంతో 75,552 వద్ద ట్రేడ్ అవ్వగా.. నిఫ్టీ 46 పాయింట్లు లాభంతో 23,003వద్ద ఉంది. ఇక డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రూ. 83.09 వద్ద ప్రారంభమైంది. సోమవారం ఇంట్రాడే ట్రేడింగ్ సెషన్ లో స్టాక్ మార్కెట్ సరికొత్త బెంచ్ మార్క్ ను అందుకుంది. సెన్సెక్స్, నిఫ్టీ సరికొత్త రికార్డుల్ని నమోదు చేశాయి. %హాద్రా దీూజు% సెన్సెక్స్ మొదటిసారిగా 76000 మార్క్ ను దాటింది. నిఫ్టీ 50 కూడా 500 పాయింట్లకు పైగా పెరిగి.. గరిష్ట స్థాయి 23,110.80కి చేరింది. మధ్యాహ్నం 1.26 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 495.85 పాయింట్లు పెరిగి 75,906.24 వద్ద, నిఫ్టీ 126.45 పాయింట్లు పెరిగి 23,083.55 వద్ద ఉన్నాయి. ముంబై దలాల్ స్ట్రీట్ లోనూ మార్కెట్ సూచీలు లాభాలను చూశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఐటీ స్టాక్ లు భారీ లాభాలను అందించాయి. నిఫ్టీ 50లో దివీస్ లాబొరేటరీస్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్ లు లాభాలు పొందిన వాటిలో టాప్ 5లో ఉన్నాయి. అలాగే విప్రో, గ్రాసిమ్, ఓఎన్ జీసీ, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఐషర్ మోటార్స్ టాప్ లూజర్ల జాబితాలో ఉన్నాయి. ఒక్కసారిగా కొత్తరికార్డులతో మదుపరులకు లాభాలతో ఆశలు చూపించిన స్టాక్ మార్కెట్లు చివరికి ఫ్లాట్ గా ముగిశాయి. 600 మేర లాభపడిన సెన్సెక్స్.. అమ్మకాల ఒత్తిడి పెరగడంతో.. వచ్చిన లాభాలన్నింటినీ కోల్పోయింది. దీంతో సెన్సెక్స్ ఫ్లాట్ గా ముగిసింది. నిఫ్టీ మాత్రం 22,900కి పైనే ముగిసింది. కేంద్రంలో బీజేపీనే మళ్లీ అధికారంలోకి వస్తుందన్న వార్తలు స్టాక్ మార్కెట్లను లాభాల బాటపట్టించాయి. జూన్ 4 ఫలితాల తర్వాత బీజేపీ దేశంలో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించనుందంటూ యూబీఎస్ అంచనా వేసింది. ఒకవేళ బీజేపీ 250 కంటే తక్కువ సీట్లు సాధిస్తే.. ఇన్వెస్టర్లు 10-20 శాతం నష్టపోయే అవకాశాలున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

# త్వరలో భారత్ మార్కెట్లోకి టెక్నో కమోన్ 30 సిరీస్ ఫోన్లు.. ఇవీ స్పెషిఫికేషన్స్..?!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో తన టెక్నో కమోన్ 30 సిరీస్ ఫోన్లను త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఏయే ఫోన్లను ఆవిష్కరిస్తామన్న సంగతి వెల్లడించలేదు కానీ టెక్నో కమోన్ 30 సిరీస్ ఫోన్లలో టెక్నో కమోన్ 30, టెక్నో కమోన్ 30 5జీ, టెక్నో కమోన్ 30 ప్రో 5జీ, టెక్నో కమోన్ 30 ప్రీమియర్ 5జీ ఫోన్లు ఉంటాయని తెలుస్తున్నది. గత ఫిబ్రవరిలో గ్లోబల్ మార్కెట్లలో ఈ ఫోన్లను ఆవిష్కరించింది. ఈ నెలాఖరులో మార్కెట్లోకి కమోన్ 30 సిరీస్ ఫోన్లు వస్తాయని 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా ప్రకటించింది. టెక్నో కమోన్ 30 4జీ ఫోన్ మీడియాటెక్ హెలియో జీ99 చిప్ సెట్, టెక్నో కమోన్ 30 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ఎస్వోసీ చిప్ సెట్లతో రానున్నాయి. ఇక టెక్నో కమోన్ 30 ప్రో 5జీ, హై ఎండ్ టెక్నో కమోన్ 30 ప్రీమియర్ 5జీ ఫోన్లు మీడియాటెక్ డైమెన్సిటీ 8200 ఎస్వోసీ చిప్ సెట్లతో వస్తాయి. ఈ ఫోన్లన్నీ 70వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీలతో వస్తాయి. టెక్నో కమోన్ 30 4జీ, టెక్నో కమోన్ 30 5జీ ఫోన్లు ద్యుయల్ రేర్ ఫ్లాష్ యూనిట్లతోపాటు 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటాయి. టెక్నో కమోన్ 30 ప్రో 5జీ ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్, ఆల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్ తోపాటు 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటాయి. టాప్ హై ఎండ్ టెక్నో కమోన్ 30 ప్రో 5జీ ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ మద్దతుతోపాటు 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 50-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అప్ టూ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్, ఆల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్, క్వాడ్ ఫ్లాష్ యూనిట్ తోపాటు 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటాయి. నాలుగు ఫోన్లలోనూ సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరాలు ఉంటాయి.

## న్యూ వర్షన్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లతోపాటు

# ఈ-త్రీ వీలర్ ఆవిష్కరణకు టీవీఎస్ రెడీ..!

చెన్నై కేంద్రంగా పని చేస్తున్న ఆటోమొబైల్ కంపెనీ 'టీవీఎస్ మోటార్ కంపెనీ' నూతన శ్రేణి టూ వీలర్స్, త్రీ వీలర్స్ ఆవిష్కరించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రత్యేకించి ఎలక్ట్రిక్ స్కూటర్ ఐక్యూబ్ న్యూ వర్షన్లను ఆవిష్కరించనున్నది. ప్రస్తుతం మార్కెట్లో 'ఐక్యూబ్', 'ఐక్యూబ్ ఎస్', 'ఐక్యూబ్ ఎస్టీ' మార్కెట్లో లభిస్తున్నాయి. కొత్తగా ఆవిష్కరించే ఐక్యూబ్ న్యూ వర్షన్ స్కూటర్లలో వేర్వేరు బ్యాటరీ కెపాసిటీ, వేర్వేరు ధరల ఆప్షన్లలో ఉంటాయి. వాటి ఆవిష్కరణకు టీవీఎస్ మోటార్ కంపెనీ ఎటువంటి టైంలైన్



ప్రకటించలేదు. కొత్తగా ప్రదర్శించిన ఎలక్ట్రిక్ త్రీ వీలర్ (ఈ3డబ్ల్యూ).. డెవలప్ మెంట్ అడ్వాన్స్ దశలో ఉందని తెలిపింది. ఈ ఏడాది భారత్ మార్కెట్ తోపాటు పలు దేశాల్లో ఆవిష్కరిస్తామని టీవీఎస్ మోటార్ కంపెనీ వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ. 1100-1200 కోట్లు పెట్టుబడులు పెట్టాలని ప్రణాళికలు రూపొందించింది. కొత్త ఉత్పత్తుల కోసం సుమారు రూ. 1000 కోట్ల నిధులు కేటాయించింది. గతేడాది టీవీఎస్ మోటార్ 'ఎక్స్' ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరించింది. త్వరలో వాటి డెలివరీ ప్రారంభం కానున్నది.

## ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ సిబ్బంది సమ్మె విరమణ.. ఏం జరిగిందంటే..?!

టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ (ఏఐఎక్స్) సిబ్బంది సమ్మె విరమించారు. అనారోగ్య కారణాల పేరిట దాదాపు 300 మంది ఉద్యోగులు రెండు రోజులుగా మూకుమ్మడి సెలవులు పెట్టడాన్ని ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ యాజమాన్యం తీవ్రంగా పరిగణించింది. ఈ విషయమై 25 మంది సిబ్బందిని తొలగిస్తామన్న ఏఐఎక్స్.. మరి కొంత మందికి ఉద్వాసన తప్పదని హెచ్చరికలు జారీ చేయడంతో ఉద్యోగులు తమ ఆందోళన విరమించుకున్నట్లు సమాచారం. దీంతో సిబ్బంది తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటామని, వారిపై నమోదైన కేసులు సమీక్షిస్తామని ఏఐఎక్స్ అంగీకరించినట్లుగా తెలియవచ్చింది. యాజమాన్యం తీరుపై అసంతృప్తితో ఉన్న సిబ్బంది సుమారు 300 మంది మూకుమ్మడి సెలవులు పెట్టడంతో ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ (ఏఐఎక్స్) వందల్లో విమాన సర్వీసులు రద్దు చేయడంతో వేల మంది




ప్రయాణికులు ఇబ్బందుల పాలయ్యారు.

# పిన్ని మహేశ్వరితో కలసి తమిళనాట ఆలయాల సందర్శన

## తిరుమలతో అనుకోని అనుభూతి అంటున్న జాన్వీ



ప్రస్తుతం జాన్వీ 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా జాన్వీ చెన్నైలోని ప్రముఖ ఆలయాన్ని సందర్శించింది. ముఖ్యమైన పనులు మొదలు పెట్టే ముందు జాన్వీ కపూర్ తన తల్లిని తల్చుకుంటూ శ్రీదేవికి ఇష్టమైన ప్రదేశాలకు వెళ్తుంటుందన్న విషయం తెలిసిందే. ఎక్కువగా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటుంటుంది. అయితే, ఈ సారి చెన్నైలోని శ్రీదేవికి ఇష్టమైన ఆలయాన్ని సందర్శించింది. తన పిన్ని మహేశ్వరితో కలిసి జాన్వీ ముప్పాత్తనం ఆలయానికి వెళ్లింది. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక పూజలు చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను జాన్వీ కపూర్ ఇన్‌స్టా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. 'మొదటిసారి ముప్పాత్తనం ఆలయాన్ని సందర్శించాను. చెన్నైలో అమ్మకు ఎంతో ఇష్టమైన ప్రదేశం' అంటూ ఫొటోలకు క్యాప్షన్ జోడించింది. ఆలయ సందర్శన సందర్భంగా జాన్వీ సంప్రదాయ లంగాఓనీలో మెరిసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి. : శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ హీరోయిన్ జాన్వీకపూర్ (ఏజీనిరలతి ఐజూనీనీస) తరచు తిరుమల వెళుంటారు. తన సినిమా విడుదలకు ముందు, పుట్టినరోజునాడు, ప్రత్యేక తేదీల్లోనూ ఆమె తిరుమల స్వామి వారిని దర్శించుకుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ తరచూ అక్కడకు వెళ్లడానికి గల కారణాన్ని తెలిపారు. తన తల్లి మరణించిన తర్వాత చాలా అలవాట్లను మార్చుకున్నట్లు చెప్పారు. అమ్మ ఎప్పుడూ తిరుమల దేవుడి పేరును తలచుకుంటూ ఉండేది. షూటింగ్ గ్యాప్‌లో కూడా నారాయణ, నారాయణ అనుకుంటుండేది. ప్రతి ఏడాది పుట్టినరోజు స్వామి వారిని దర్శించుకునేది. ఆమె చనిపోయిన తర్వాత తన పుట్టినరోజుకి నేను ఆ గుడికి వెళ్లాలని నిర్ణయించుకున్నా. అమ్మ లేకుండా మొదటిసారి తిరుమల వెళ్లినప్పుడు ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. అక్కడికి వెళ్లిన ప్రతిసారి ఏదో మానసిక ప్రశాంతత లభిస్తుంది. అందుకే తరచు వెళ్తుంటాను' అని చెప్పారు. శ్రీదేవి తల్లి స్వస్థలం తిరుపతి కావడం గమనార్హం.

# డిఫరెంట్‌గా పవన్ ఓజి చిత్రం



పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న సినిమాల్లో 'ఒ.జి' ఒకటి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. డి.వి.వి.దానయ్య నిర్మాత. చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుంది. ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాల్ని పంచుకున్నారు దర్శకుడు సుజీత్. 'భజే వాయు వేగం' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆ చిత్ర కథానాయకుడు కార్తికేయ, దర్శకుడు సుజీత్ కలిసి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఒ.జి' సినిమా ప్రస్తావన రాగా, ఆ సంగతుల్ని పంచుకున్నారు సుజీత్. 'పవన్‌కల్యాణ్ సినిమాల్లో జపనీస్ సినిమాల ప్రభావం చాలా ఉంటుంది. పాటల్లోనూ, ఇతర సన్నివేశాల్లోనూ అది కనిపిస్తూ ఉంటుంది. అవకాశం వస్తే పవన్‌కల్యాణ్‌ని ఆ నేపథ్యంలో చూపించాలనుకున్నా. 'ఒ.జి'తో అది నెరవేరింది. ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ అనే మాట నుంచే 'ఒ.జి' అనే పేరు పుట్టింది. అయితే సినిమాలో పవన్‌కల్యాణ్ పాత్ర పేరు ఓజాస్ గంభీర. గంభీర ఆయన పేరు, ఓజాస్ అనేది మాస్టర్ పేరు' అని చెప్పుకొచ్చారు సుజీత్. మొదట తనను రీమేక్ సినిమా కోసం పిలిచినట్టు చెప్పారు సుజీత్. 'పవన్‌కల్యాణ్‌తో ఒరిజినల్ కథ చేయడంలో ఉన్న అనుభూతి, కిక్ వేరు. అదృష్టవశాత్తూ ఒక రోజు 'కొత్త కథ ఏదైనా ఉందా?' అని అడిగారు పవన్‌కల్యాణ్. ఇన్ని రోజులు ఎదురు చూసినందుకు ప్రకృతి అలా సహకరించింది. ఒక్క లైన్ చెప్పగానే ఆయన చేయడానికి అంగీకారం తెలిపార'న్నారు సుజీత్. 'ఒ.జి'లో పవన్‌కల్యాణ్ సరసన ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హస్మి కీలక పాత్ర పోషిస్తున్నారు.

# శరవేగంగా పుష్ప-2 చిత్రీకరణ

## ప్రత్యేక గీతం నటి కోసం అన్వేషణ




ఒకవైపు ప్రచార కార్యక్రమాలతోనూ... మరోవైపు చిత్రీకరణతోనూ బిజీ బిజీగా గడుపుతోంది 'పుష్ప2' బృందం. చిత్రీకరణ దాదాపుగా తుది దశకు చేరుకొంది. ప్రస్తుతం పతాక సన్నివేశాల్ని తెరకెక్కించడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఈ వారం నుంచి రెండు వారాలుపైగానే పతాక సన్నివేశాల్ని తెరకెక్కిస్తారని సమాచారం. పోరాట ఘట్టాలతోపాటు, కొన్ని టాకీ సన్నివేశాలు ఇందులో ఉంటాయని తెలుస్తోంది. అల్లు అర్జున్ కథానాయకుడిగా... సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. రష్మిక మందన్న కథానాయిక. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. పతాక సన్నివేశాల తర్వాత... ప్రత్యేక గీతం చిత్రీకరణపై దృష్టి పెట్టనుంది చిత్రబృందం. తొలి భాగంలోని 'ఊ అంటావా...' అంటూ సాగే ప్రత్యేకగీతం ఎంతో ఆదరణ పొందింది. అందుకు దీటుగా 'పుష్ప2'లో ప్రత్యేక గీతం ఉండేలా చిత్రబృందం జాగ్రత్తలు తీసుకొంటోంది. అందుకు సంబంధించిన పనులు కూడా మొదలైనట్టు తెలిసింది. అయితే ఇందులో ఆడిపాడే కథానాయిక ఎవరన్నదే ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ తారల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరి చిత్రబృందం ఎవరిని ఎంపిక చేస్తుందో, ఎవరికి ఆ అవకాశం దక్కుతుందో చూడాలి.

# ప్రేక్షకుల ముందుకు కల్కి స్పెషల్ బుజ్జి వెహికిల్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ కల్కి 2898 ఏడీదర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో దీపికా కడుకొనే హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇండియన్ మైథలాజికల్ కాన్సెప్ట్ తో స్కై÷ జానర్ లో వస్తున్న ఈ సినిమాలో ఇండియన్ దిగ్గజ నటులు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీ రోల్స్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన పోస్టర్స్. టీజర్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఇక ఇటీవల విడుదలైన బుజ్జి వీడియో అయితే నెక్ట్స్ లెవల్ అనే చెప్పాలి. ఈ సినిమా కోసం బుజ్జి పేరుతో ఒక ఫ్యూచరిస్టిక్ కారు డిజైన్ చేశారు మేకర్స్. ప్రస్తుతం ఈ కారు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. చాలా స్టైలీష్ గా ఉన్న ఈ కారు టాక్ అఫ్ ది ఇండియా గా మారింది. ప్రస్తుతం ఎక్కడ చూసిన ఈ కారు గురించే చర్చ నడుస్తోంది. అందుకే ఈ కారును ఆడియన్స్ వద్దకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నారట. జూన్ 27న కల్కి విడుదల కానున్న విషయం తెలిసిందే. ప్రమోషన్స్ లో భాగంగా బుజ్జి కారును వాడనున్నారట మేకర్స్. ఇందులో భాగంగా.. భారతదేశంలోని కొన్ని నగరాలకు బుజ్జి ను తీసుకురానున్నారట. అంతేకాదు.. ఆడియన్స్ బుజ్జితో సెల్ఫీలు తీసుకునే అవకాశాన్ని కల్పించనున్నారట. ఆ సమయంలో బుజ్జితో కల్కి టీమ్ కూడా ఉంటారని సమాచారం. దీంతో.. ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న విశ్వక్ సేన్

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ దర్శించుకున్నారు. అతనితో పాటు గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీమ్ కూడా స్వామివారిని దర్శించుకుంది. సోమవారం ఉదయం తిరుమల చేరుకున్న విశ్వక్ సేన్, చిత్రయూనిట్ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీమ్‌కి అర్చకులు ఆశీర్వాదం అందించి.. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఈ చిత్రానికి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి (ఔఠజీ ÷ూఠఱబిబా) హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకుల వద్ద నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇక ఈ సినిమాను మే 31 విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# మజాగా మడతేస్తివే పీచుమిఠాయా..



తమిళ అగ్రనటుడు ధనుష్ స్వీయదర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'రాయన్'. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా ధనుష్ 50వ సినిమా కావడం విశేషం. ఈ సినిమాలో సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూన్ 13న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా సందీప్‌కిషన్, అపర్ణ బాలమురుగన్ నటించిన ప్యూర్ మెలొడీ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'నీ ఇకఇకలే కన్నుకొట్టాయా.. నడుం లకలకలే కచ్చగట్టాయా.. మజాగా మడతేస్తివే పీచుమిఠాయా..' అంటూ సాగే పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, ఏఆర్ రెహ్మాన్ స్వరపరిచారు. విజయ్‌ప్రకాశ్, హరిప్రియ ఆలపించారు. ఈ మెలొడీ సాంగ్ స్లో పాయిజన్‌లా శ్రోతలకు ఇంజెక్ట్ అవుతుందని, చిత్రీకరణ కూడా ఆకర్షణీయంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. కాళిదాస్ జయరామ్, ఎస్.జె.సూర్య, సెల్వరాఘవన్, దుషార విజయన్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఓం ప్రకాశ్.

# స్నేహబంధానికి చిహ్నంగా..



తమిళనాట ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'మెయ్యళగన్' ఒకటి. నటుడిగా కార్తీ 27వ సినిమా ఇది. అంతేకాదు, కార్తీ అన్నావది నలైన సూర్య, జ్యోతిక ఈ సినిమాకు నిర్మాతలు కావడం విశేషం. '96'తో తమిళనాట భారీ విజ యాన్ని అందుకున్న సి.ప్రేమ్‌కుమార్ దర్శకుడు. కార్తీ పుట్టినరోజు సందర్భంగా 'మెయ్య ళగన్' అనే ఈ సినిమా పేరును, ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో అరవింద్ స్వామి కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. కార్తీ, అరవింద్‌స్వామి మధ్య ఉన్న స్నేహబంధాన్ని ఈ ఫస్ట్‌లుక్ ఆవిష్కరించింది. తమిళ, తెలుగు భాషల్లో ద్విభాష చిత్రంగా రూపొందుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన తెలుగు టైటిల్‌ని త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. రాజ్‌కిరణ్, శ్రీదివ్య, స్వాతి కొండే, దేవదర్శిని, జయప్రకాశ్, శ్రీరంజని, ఇళవరసు తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: గోవింద్ వసంత, కెమెరా: మహేంద్రన్ జయరాజు, సహనిర్మాత: రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్.

## మనసుకీ నోటికీ మధ్య ఫిల్టర్ ఉండదు

'ఇందులో నా పాత్ర పేరు రత్నమాల. విశ్వక్ పాత్ర పేరు రత్నాకర్. ఇద్దరినీ అందరూ రత్న అని పిలుస్తుంటారు. నా ఆహార్యం, మాట్లాడే తీరు అన్నీ కొత్తగా ఉంటాయి. మనసుకు, నోటికీ ఫిల్టర్ ఉండదు. ఏది అనిపిస్తే అది అనేస్తుంటాను.' అంటున్నది నటి అంజలి. విశ్వక్‌సేన్ కథానాయకుడిగా రూపొందిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రంలో ఆమె ఓ కథానాయిక. కృష్ణచైతన్య దర్శకుడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 31న సినిమా విడుదల కానుంది.



# కమల్ ఉత్తమనటుడు..

కోలీవుడ్, జపాన్ చిత్ర పరిశ్రమల మధ్య వారధిగా నిలిచిన ప్రతిష్టాత్మక వేడుక 'ఒకాసా తమిళ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్'. ప్రతి ఏడాదీ తమిళ సినిమాలకు ఈ వేడుకలో అవార్డులివ్వడం జరుగుతుంది. 2022వ సంవత్సరానికిగాను విజేతలను ఈ సంస్థ ఆదివారం వెల్లడించింది. కమల్‌హాసన్ హీరోగా, లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన 'విక్రమ్' సినిమా ఉత్తమ చిత్రంగా నిలువగా, అందులో ప్రధాన పాత్ర పోషించిన కమల్‌హాసన్ ఉత్తమనటుడిగా ఎంపికయ్యారు. 'సాని కాయితం' చిత్రానికి గాను కీర్తి సురేశ్ ఉత్తమనటిగా నిలిచారు. ఉత్తమ దర్శకుడిగా 'పొన్నియన్ సెల్వం1' సినిమాకు మణిరత్నం ఎంపికయ్యారు.





Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com